
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు




# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 24 నవంబరు 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 272





9

లిక్కర్ స్కామ్ దెబ్బకు

## ఫోన్ పోయిందని ఏ2 నాటకాలు


మాజీ మంత్రి కె.ఎస్.జవహర్



4

## ఏ2 ఫోన్ పోలేదు... పడేశాడు!

- లిక్కర్ స్కామ్‌తో కదులుతున్న ప్యాలెస్ కూసాలు
- మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు



4

బాబాయిని


## గొడ్డలిపోటుతో వేసేసినోడు రాష్ట్రానికి అవసరమా?

మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

## దొంగోడి ఇంట్లో దొంగలు పడటమేంటి సాయిరెడ్డీ?

4

- త్వరగా వెదికిపెట్టండి... లేకుంటే టెన్షన్‌తో పోతాడు
- ఎ2 విజయసాయిరెడ్డిపై లోకేష్ సెటైర్లు



## 30నుంచి చంద్రన్న పశ్చిమగోదావరి పర్యటన

3రోజులపాటు కొనసాగనున్న టూర్

6

డిసెంబర్ 5న

## డిల్లీకి చంద్రన్న

ప్రధాని నేతృత్వంలో సమావేశానికి హాజరు



అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు...

## గొడ్డలిపోటుకు పేటెంట్ జగన్ రెడ్డిదే!

10

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం

## అమ్మా.. మీ వెంట నేనుంటా!



5

లక్షకోట్లు మింగి 16నెలలు చిప్పకూడు తిన్నోడిని...

## బాబాయిని గొడ్డలితో వేసేసినోడ్ని జగన్‌రెడ్డి అంటాం!

4

- సిఎం జగన్‌కు యువనేత లోకేష్ ఘాటు కౌంటర్



## భూ రక్ష కాదు.. భూ భక్ష

8

టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

# మహాపురుషుడి మైలురాళ్లు

## రాయలసీమ క్షామం



అగ్రనటుడిగా విరామం లేకుండా
నటిస్తున్న రోజులలో 1952
రాయలసీమ క్షామం వచ్చినప్పుడు
ప్రజాక్షేమం ఆలోచించి తానే
జోలెపట్టి చందాలు సేకరించి
రాయలసీమ వాసులకు
సహాయం అందించిన
ప్రజల మనిషి అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ




## వైద్య విద్య

రాష్ట్రంలో వైద్య విద్య
అభివృద్ధి కోసం
16 వైద్య కళాశాలలు,
14 దంత
వైద్య కళాశాలలు
ఏర్పాటు చేశారు
మన చంద్రన్న

– టి.డి. జనార్ధన్


క్రమశిక్షణా పూరితమైన
అభ్యుదయ
సమాజ నిర్మాణ శక్తిగా
యువతను
మలచడం నా ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
136
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
ప్రభుత్వ ఉద్యోగులకు, ఆయా ప్రాంతాలలో ఇళ్ళ స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తాం.
నేడు
ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి కూడా ఇల్లు కట్టించలేదు, ఇళ్ల స్థలం ఇవ్వలేదు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# ఎ2 ఫోన్ పోలేదు... పడేశాడు

- లిక్కర్ స్కామ్‌తో కదులుతున్న ప్యాలెస్ కూసాలు
- మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం (చైతన్యరథం), నవంబర్ 23: ఎ2 ఫోన్ పోలేదు... పడేశాడు, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో తాడేపల్లి ప్యాలెస్ కూసాలు కదిలిపోతున్నాయని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎద్దేవాచేశారు. సీఎం జగన్ పరిస్థితి డేరాబాబాలా తయారైంది. నలుపురంగు చున్నీలు వేసుకొచ్చారని వాటిని లాక్కోవడం మహిళలను అవమానించడమేనని పేర్కొన్నారు. విశాఖలోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దేశంలో ఏ సీఎం ఇంత వరస్ట్‌గా పనిచేయడం లేదు. విశాఖలో గంజాయి అరి కట్టామని డీజీపి అనడం కరెక్ట్ కాదు. ఎన్ని గంజాయి కేసులు పరిష్కారం చేశారో డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. ఐఎఎస్, ఐపిఎస్ లు రాష్ట్రానికి పిల్లర్లు లాం టివారు, వారు చట్టానికి ప్రతినిధులుగా ఉంటూ న్యా యబద్ధంగా వ్యవహరించాలి. పీవీ నరసింహారావు సీఎం గా వున్నప్పుడు హైదరాబాద్‌లో అల్లర్లు జరుగుతున్నాయి. సంఘటన స్థలానికి వెళ్ళొద్దని చీఫ్ సెక్రెటరీ సూచించారు. సీఎం వినకపోతే కారు తాళాలు వేసి జేబులో వేసుకున్నారు. ఆ తర్వాత రోజు వాస్తవం తెలుసుకున్న సీఎం పివి, చీఫ్ సెక్రెటరీని అభినందించారని అయ్యన్న గుర్తుచేశారు. పోలీసులు జగన్ చెప్పినట్టు చేస్తున్నారు. సీనియర్ ఐఎఎస్ కృష్ణబాబు లాంటివారు కూడా ఇపుడు అబద్ధాలు చెబుతున్నారు. జీవోలే లేకుండా 17 మెడికల్ కాలేజీలు ఎలా ప్రారంభిస్తారు, జీవో ఇచ్చింది మూడింటికేనని తెలిపారు. విశాఖలో మూడేళ్ళుగా మంచాన వున్న బాధితుడు వై సంతోష్ కు రెండు లక్షలు అడ్వాన్స్ ఇచ్చిన హ్యూమన్ రైట్స్ కమిషన్ కు అయ్యన్నపాత్రుడు ధన్యవాదాలు తెలిపారు.

# బాబాయిని గొడ్డలిపోటుతో వేసేసిన సిఎం రాష్ట్రానికి అవసరమా?

**మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




విజయవాడ (చైతన్యరథం), నవంబర్ 23: బాబాయ్ వివేకానందరెడ్డిని గొడ్డలిపోటుతో చంపిన ముఖ్యమంత్రి ఈరాష్ట్రానికి అవసరమా అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా దేవినేని ఉమ బుధవారం గొల్లపూడిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇసుక, మద్యం లావాదేవీలు ఆన్లైన్ పెమెంట్ లేకుండా క్యాష్ అండ్ క్యారీ చేసి దోచేసిన ముఖ్యమంత్రి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ బండ మీద రాష్ట్రపన్నులు సెస్ వ్యాట్ తగ్గించలేని అసమర్ధుడు, కరెంట్ చార్జీలు డబుల్ చేసిన సిఎం,చెత్త మీద పన్ను వేసే చెత్త ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్‌రెడ్డి కాదా? ఈరోజు మీరా శ్రీరంగ నీతులు చెప్పేది? మీ తండ్రికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన విశ్వాస ఘాతకుడు జగన్‌రెడ్డి, మీరా వెన్నుపోటు గురించి మాట్లాడదని దేవినేని ఉమ దుయ్యబట్టారు.

# నా పాస్ బుక్‌పై అవినీతిపరుడి బొమ్మ ఏమిటి?

**మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మండిపాటు**

విశాఖపట్నం (చైతన్యరథం), నవంబర్ 23: నా పాస్ బుక్‌పై ఒక అవినీతిపరుడి బొమ్మ ఉండటం ఏమిటి, ఆయనేమైనా మాకు భూమి ఇచ్చారా? జగన్ బొమ్మతో నా భూమిలో సర్వే రాయి పెట్టడం ఏమిటని మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మండిపడ్డారు. విశాఖపట్నంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సర్వే రాళ్లు, పాస్‌బుక్‌పై జగన్‌బొమ్మను తొలగించకపోతే కోర్టుకు వెళ్తానని హెచ్చరించారు. సర్వేరాళ్లపై బొమ్మలు కూడా పెద్దస్కామ్ అని ఆరోపించారు. సీఎం జగన్ భూదోపిడీకి తెరతీశారు. రిజిస్ట్రేషన్లకు వాలంటీర్ సంతకం



పెట్టాలనడం దారుణమని అన్నారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి రైతుల భూములకు భద్రత లేకుండా పోయిందన్నారు. 'మీ భూమి-మా హామీ'కి బదులు... 'మీ భూమి-నా భూమి' అని పేరు పెడితే బాగుండేదని ఎద్దేవాచేశారు. సర్వే అండ్ సెటిల్ మెంట్ డిపార్ట్‌మెంట్ అనే పేరు పలకడం కూడా జగన్‌కు చేత కాలేదన్నారు. స్పందనలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని... అయినప్పటికీ 90 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని జగన్ అబద్ధాలు చెపుతున్నారని తెలిపారు.



# దొంగోడి ఇంట్లో దొంగలు పడటమేంటి సాయిరెడ్డీ?

- త్వరగా వెదికిపెట్టండి...లేకుంటే టెన్షన్‌తో పోతాడు
- ఎ2 విజయసాయిరెడ్డిపై లోకేష్ సెటైర్లు

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 23: ఎ2 విజయసాయిరెడ్డి ఫోన్ పోయిందని తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం దొంగోడి ఇంట్లో దొంగలు పడినచందంగా ఉందని టిడిపి యువనేత నారా లోకేష్ ఎద్దేవా చేశారు. ఎంపి స్థాయిలో ఉన్న విజయసాయిరెడ్డి ఇంట్లోనే దొంగలు పడితే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటి? ఢిల్లీ లిక్కర్ స్కామ్, బ్రెజిల్ లో వ్యాపారం, విశాఖ రాసలీలలు ఆ ఫోన్‌లోనే ఉన్నాయి... డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకూ సెల్‌ఫోన్ వెతికే పనిలో ఉన్నారన్నారు. పోలీసులు త్వరగా వెతికిపెట్టి సాయిరెడ్డికి సాయం చేయాలని, లేకపోతే ఆయన పాపాలచిట్టా ఎవరికి చిక్కుతుందోనన్న ఆందోళనతో ఎ2 టపా కట్టేసే అవకాశముంధని లోకేష్ పేర్కొన్నారు.

**లక్షకోట్లు మింగి 16నెలలు చిప్పకూడు తిన్నోడిని...**

## బాబాయిని గొడ్డలితో వేసేసినోడ్ని జగన్‌రెడ్డి అంటాం!

**సిఎం జగన్‌కు యువనేత లోకేష్ ఘాటు కౌంటర్**

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 23: తండ్రికి రాజకీయ భిక్షపెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాడిని, శివకుమార్ పెట్టిన పార్టీని కబ్జాచేసిన వాడిని, బాబాయిని గొడ్డలిపోటుతో వేసేసిన వాడిని జగన్ రెడ్డి అంటారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శ్రీకాకుళం పర్యటన సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలకు లోకేష్ ఘాటుగా బదులిచ్చారు. సొంత చెల్లిని, తల్లిని ఇంట్లోంచి గెంటేసినోడ్ని జగన్ రెడ్డి అంటాం... లక్ష కోట్లు మింగి 16 నెలలు చిప్పకూడు తిన్నవాడిని రాక్షసుడు జగన్ రెడ్డి అంటాం... జగన్ రెడ్డితో పాటు రాష్ట్రాన్ని దోచుకుంటున్న ఆ నలుగురు రెడ్లు, వారికి మద్దతు పలుకుతున్న బ్లూ మీడియాను దండుపాళ్యం బ్యాచ్ అంటామని లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా లోకేష్ పర్యటించారు.

# సాకులతో సంక్షేమ పథకాలకు కోత దారుణం!

## టిడిపి యువనేత నారా లోకేష్ మండిపాటు



మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 23: అడ్డమైన కారణాలు చెప్పి సంక్షేమ కార్యక్రమాలు కట్ చెయ్యడం దారుణం... పేదవాడు ఫ్యాన్ కూడా వేసుకోకూడదా... కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్లు కట్ చెయ్యడం దుర్మార్గమని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ మండిపడ్డారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం పర్యటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా చెత్త పన్ను పేరుతో జనాన్ని జలగలా వేధిస్తున్నారని దుయ్యబట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలపై జగన్ ప్రభుత్వం వేసిన పన్నుల భారం గురించి వివరించారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ గోడు వెళ్లబోసుకుంటూ ఎన్నికల్లో గెలిస్తే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి ఆర్కే మోసం చేశారని, ఇప్పుడు కనీసం మా ప్రాంతానికి రావడం లేదంటూ ఆవేదన వ్యక్తంచేశారు. కరెంట్ బిల్లు ఎక్కువొచ్చిందనే కారణం చూపి పెన్షన్లు కట్ చేస్తున్నారని పలువురు వృద్ధులు వాపోయారు. లోకేష్ మాట్లాడుతూ...నిజం చెప్పులు వేసుకునే లోపు అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వచ్చింది. నేను గెలిస్తే ఏడాదిలో ఇళ్ళ పట్టాలు ఇస్తానంటే నమ్మలేదు.. లోకేష్ గెలిస్తే ఇళ్లు కుల్చేస్తాడు అని ఆర్కే ప్రచారం చేస్తే నమ్మి మోసపోయారని అన్నారు. ఇళ్ళ పట్టాలు ఇస్తా అన్న ఆర్కే పత్తా లేడు... పైగా పేదల ఇళ్లు దారుణంగా కూల్చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని చెప్పారు. నేను ఓడిపోయినా నియోజకవర్గంలో 12 రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా. ఓడిపోయిన లోకేష్ ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే ఇక గెలిస్తే ఎన్ని కార్యక్రమాలు అమలు చేస్తాడో ఆలోచించాలని కోరారు. నేను గెలిచిన ఏడాది లో అటవీ భూముల్లో ఉంటున్న వారికి బట్టలు పెట్టి పట్టాలు ఇస్తా, త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# జెసి అస్మిత్ రెడ్డిపై వైసిపి మూకల రాళ్లదాడి!

- వీధిలైట్లు ఆర్పేసి పక్కా ప్లాన్ తో దాడికి కుట్ర
- తప్పిన ప్రమాదం... అనుచరులకు గాయాలు



అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 23: తాడిపత్రిలో టీడీపీ నేత జేసీ అస్మిత్రెడ్డిపై వైసిపి ముష్కరమూకలు బుధవారం సాయంత్రం రాళ్లదాడి చేశాయి. అస్మిత్ రెడ్డి తాడిపత్రి మూడోవార్డులో పర్యటిస్తుండగా వీధిలైట్లు ఆపేసి వైసీపీ గూండాలు రాళ్లతోదాడిచేశారు. గత మూడురోజులుగా తాడిపత్రి లోని వార్డుల్లో జెసి అస్మిత్ రెడ్డి చేస్తున్న పర్యటనలకు స్థానికులనుంచి విశేషస్పందన లభిస్తుండటంతో వైసిపి గూండాలు ఆయనను అడ్డుకునేందుకు ఈ దాడికి తెగబడ్డారు. మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు జేసీ అస్మిత్ రెడ్డి. వైసీపీ కౌన్సిలర్ ఫయాజ్ బాషా ఇంటిపై నుంచి.. వైసిపి మూకలు రాళ్ల దాడికి పాల్పడ్డాయి. దాడిలో పలువురు టిడిపి కార్యకర్తలకు గాయాలుకాగా, అదృష్టవశాత్తు అస్మిత్ రెడ్డి ప్రమాదం నుంచి బయటపడ్డారు. విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. దాడి జరిగిన సమయంలో తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించిన పోలీసులు... ఆ తర్వాత మాత్రం తాడిపత్రిలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

### వీధిలైట్లు ఆపి దొంగల్లా దాడిచేయడం మగతనమా?
### దమ్ముంటే నేరుగా వచ్చి ఎదుర్కోండి: లోకేష్

టిడిపికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని వైసీపీ ముష్కరమూకలు ఇటీవల చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్లదాడికి తెగబడ్డారు, ఇప్పుడు తాడిపత్రి మూడోవార్డులో పర్యటిస్తున్న టిడిపి నేత జేసీ అస్మిత్ రెడ్డి పై దాడికి బరి తెగించారని టిడిపి యువనేత నారా లోకేష్ మండిపడ్డారు. వైసీపీ ఉన్మాద, ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరంగా మారాయి. వీధిలైట్లు ఆపేసి చీకట్లో దాడిచేసి పిరికిపందల్లా పోలీసుల మాటుకెళ్లి దాక్కోవడం మగతనం కాదు. దమ్ముంటే ఎదురుగా వచ్చి ఎదుర్కోవాలి. తాడిపత్రిలో మీరు విసిరిన రాళ్లు ..త్వరలో తాడేపల్లి ప్యాలెస్ ని తాకుతాయని తీవ్రంగా హెచ్చరించారు.


### అస్మిత్ రెడ్డిపై వైసీపీమూకల దాడి దుర్మార్గం
### తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

టీడీపీ నేత జేసీ అస్మిత్ రెడ్డిపై వైసీపీ రౌడీ మూకల రాళ్ల దాడి దుర్మార్గం అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పేర్కొన్నారు. లైట్లు ఆపేసి రాళ్లేయడం మగతనమా అని బుధవారం ఆయన ఒక ప్రటనలో ప్రశ్నించారు. ఇంత పిరికి సన్నాసులు రాయలసీమలో ఎలా పుట్టారని అడిగారు. బాత్రూమ్ లో బాబాయిని లేపేయడం, చీకట్లో ప్రతిపక్ష నేతలపై రాళ్లేయడం వైసీపీకి అలవాటుగా మారిందని శ్రీరామ్ చినబాబు మండిపడ్డారు.

# డిసెంబర్ 5న ఢిల్లీకి చంద్రన్న

### ప్రధాని నేతృత్వంలో సమావేశానికి హాజరు

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 23: డిసెంబర్ 5న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దేశరాజధాని ఢిల్లీలో పర్య టించనున్నారు. ఆరోజు ప్రధాని అధ్యక్షతన జరిగే రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశానికి చంద్రబాబు హాజరవుతారు. త్వరలో జరగ బోయే జీ 20దేశాల కూటమికి భారత్ నేతృత్వం వహించ నున్న నేపథ్యంలో ప్రధాన పక్షాల సలహాలు, సూచనలు తీసుకు నేందుకు ఈ సమావేశం ఏర్పాటుచేశారు. డిసెంబర్ 1 నుంచి 2023 నవం బర్ 30వరకు భారత్‌లో నిర్వహించే జీ-20 భాగస్వామ్య దేశాల సదస్సు జరగనుంది. రాష్ట్రపతి భవన్‌లో డిసెంబర్ 5న సాయం త్రం 5 గంటలకు రాజకీయపార్టీల నేతలతో ప్రధాని భేటీ అవుతా రు. చంద్రబాబుకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి నుంచి ఆహ్వానం అందింది. సమావేశానికి హాజరుకావాల్సిందిగా చంద్ర బాబును పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానిం చారు. సమావేశ ప్రాధాన్యతను చంద్రబాబుకు వివరించారు.



# 30 నుంచి చంద్రన్న పశ్చిమగోదావరి పర్యటన

### 3రోజులపాటు కొనసాగనున్న టూర్

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 23: టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి ప.గో జిల్లా పర్యటన ఖరారైంది. నవంబర్ 30, డిసెంబర్ 1, 2 తేదీల్లో అధినేత పర్యటన కొనసాగనుంది. దెందులూరు, చింతలపూడి, పోలవరం, కొవ్వూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల గుండా పర్యటన సాగనుంది. 30వ తేదీ ఉదయం కలపర్రు టోల్గేట్ నుంచి పర్యటన ప్రారంభమవుతుంది. పెదవేగి మండలం విజయరాయి దగ్గర చంద్రబాబు బహిరంగ సభలో పాల్గొంటారు. విజయరాయిలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. చింతలపూడి నియోజకవర్గం సరిహద్దు గ్రామం రామచంద్రాపురంలో రైతులతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం చింతలపూడిలో చంద్రబాబు రోడ్ షోలో పాల్గొని రాత్రికి చింతలపూడిలోనే బసచేస్తారు. డిసెంబర్ 1న చింతలపూడి నుంచి పోలవరం వరకు రోడ్ షో నిర్వహిస్తారు. పోలవరం నుంచి బయలుదేరి రాత్రికి కొవ్వూరులో బహిరంగ సభలో పాల్గొంటారు. ఆరోజు రాత్రికి కొవ్వూరులోనే చంద్రబాబు రాత్రి బస చేస్తారు. డిసెంబర్ 2వ తేదీ కొవ్వూరు నుంచి నిడదవోలు వరకు రోడ్ షోలో పాల్గొంటారు. నిడదవోలులో చంద్రబాబు బహిరంగ సభ ఉంటుంది. అనంతరం నిడదవోలు నుంచి తాడేపల్లిగూడెం వరకు రోడ్ షోలో పాల్గొని తాడేపల్లిగూడెంలో బహిరంగ సభలో మాట్లాడతారు.



### జనాధరణ ఓర్వలేక

# అస్మిత్ రెడ్డిపై దాడి

#### మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం, నవంబరు 23(చైతన్యరథం): తాడిపత్రి పట్టణం 3వ వార్డులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డిపై జరిగిన రాళ్ల దాడిని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. అక్కడ టీడీపీకి వస్తున్న జనాధరణను చూసి ఓర్వలేకే వైసీపీ భౌతిక దాడులకు తెగబడుతోందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. పట్టణంలోనే వైసీపీ రౌడీ మూకలు రాళ్ల దాడికి దిగడం శాంతి భద్రతల డొల్లత నాన్ని చాటుతోందన్నారు. పోలీసుల ఏకపక్ష ధోరణి, ముఖ్యంగా అక్కడి డీఎస్పీ అధికారపార్టీకి కొమ్ము గాయడం ఇటీవల వివాదాస్పదమైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అస్మిత్‌రెడ్డి లక్ష్యంగా జరిగిన దాడికి ఆయ న ఏమిసమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి అధికారంలోకొచ్చిన నాటి నుంచి జేసీ సోదరుల పై అనేకరూపాల్లో రాజకీయ కక్షసాధింపులకు దిగు తున్నారని మండిపడ్డారు.ఇప్పుడు ఏకంగా అస్మిత్‌రెడ్డి ని భయపెట్టాలని వైసీపీ నాయకులు కుట్రలు చేయ డం దుర్మార్గమన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న సత్యాన్ని గ్రహించడానికి వైసీపీ నాయకులకు ఎంతోకాలం పట్టదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రత్యర్థులను ఎదుర్కోలేని పిరికిపందలే ఇలా ంటి దుస్సాహసాలకు ఒడిగడతారని దుయ్యబట్టారు. రాళ్లదాడికి పాల్పడ్డ దుండగులపై కఠినచర్యలు తీసు కోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

### ఆక్వా రైతాంగానికి ఇదేం ఖర్మ?

# నేడు ఆక్వా రైతుల రాష్ట్రస్థాయి సదస్సు

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు




అమరావతి, నవంబరు 23(చైతన్యరథం): తెలుగుదేశం హయాంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగం నేడు జగన్‌రెడ్డి చర్యలతో పతనావస్థకు చేరిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతులకు అండగా నిలబడేందుకు ఈ నెల 24వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు "ఇదేం ఖర్మ.. ఆక్వా రైతాంగానికి" అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి ఆక్వా రైతు సంఘం నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో పాటు ముఖ్య నాయకులు హాజరై ఆక్వా రైతులకు జరుగుతున్న అన్యాయంపై చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారని వివరించారు. ఆక్వా రైతులకు రూ.1.50 కే విద్యుత్ సరఫరా చేస్తానని జగన్‌రెడ్డి హామీ ఇచ్చి రైతులను వంచించారన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయకుండా విద్యుత్ కోతలతో ఆక్వా రంగాన్ని జగన్‌రెడ్డి నిండా ముంచారని మండిపడ్డారు. ప్రభుత్వ చర్యలతో ఆక్వా రైతులకు మద్దతు ధర లభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక షరతులతో సబ్సిడీలు ఎత్తేసి ఆక్వా రైతులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.5 వేల కోట్ల జె%--%ట్యాక్స్‌తో ఆక్వా రైతాంగాన్ని నాశనం చేస్తున్న జగన్‌రెడ్డి చర్యలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటంలో ఆక్వా రైతులందరూ పాల్గొనాలని అచ్చెన్నాయుడు కోరారు.

# మంగళగిరి ప్రజల నేస్తం

























# భూ రక్ష కాదు భూ భక్ష



- ప్రజల భూములపై జగన్‌రెడ్డి కన్ను
- భూ సర్వేకాదు భూస్వాహా
- కొత్త దోపిడీకి తెరలేపిన జగన్‌రెడ్డి
- అందుకే మీ భూమి - నా భూమి అంటున్నాడు
- భూ యజమానులు అప్రమత్తంగా ఉండండి
- మాజీ సైనికుల భూములు ఆక్రమించిన ధర్మాన
- విశాఖ కేంద్రంగా విజయసాయి కుటుంబం భూకబ్జాలు
- పట్టాదార్ పుస్తకాలు మొదట ధర్మానకు
- విజయసాయిరెడ్డి కుటుంబానికి ఇస్తే బాగుండేది
- టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి, నవంబరు 23(చైతన్యరథం): అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ప్రభుత్వ భూముల్ని ఆక్రమించిన జగన్‌రెడ్డి కన్ను ఇప్పుడు ప్రజల భూములపై పడిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. తన భూ దాహం తీర్చుకునేందుకే మీ భూమి-నా భూమి అంటూ కొత్తగా భూరక్ష పేరుతో భూభక్ష పథకానికి శ్రీకారంచుట్టాడని మండిపడ్డారు. జగనాసురుడి పాలనలో 'ఇదేం ఖర్మరా' అంటున్న ప్రజలంతా ఇకపై వారి భూముల్ని కంటికిరెప్పలా కాపాడుకోవలసిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జగన్‌రెడ్డి ప్రారంభించింది జగనన్నభూరక్ష పథకం కాదు భూ భక్షణ పథకం. రాష్ట్రవ్యాప్తంగా ఎవరెవరి భూముల్ని ఎలాభక్షించాలన్నదే ఆపథకం ముఖ్యోద్దేశం. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన భూముల్నిగుర్తించి, వాటిని కబ్జా చేయడం,బ్యాంకుల్లో తనఖాపెట్టడానికే ఈ పథకం.

ఆ క్రమంలోనే జగన్‌రెడ్డి మీ భూమి-నా భూమి అంటున్నాడు. ప్రజల భూములు తన భూములుగా ప్రజలకు తెలియచెప్పడానికే జగన్‌రెడ్డి భూభక్ష పథకాన్ని ప్రారంభించాడు. పరాయివాడి భూమిని ఆక్రమిస్తే అది కబ్జా అవుతుందన్న విషయం జగన్ రెడ్డికి ఇప్పుడే తెలిసిందా?నరసన్నపేటలో జగన్‌రెడ్డితో వేదిక పంచుకున్న మంత్రిధర్మాన భూబాగోతం సంగతేంటి? మాజీ సైనికులకు చెందిన భూమిరెవెన్యూ రికార్డులు మార్చేసి,దాన్ని కబ్జాచేసిన భూబకాసురుడు ధర్మాన. ఉత్తరాంధ్రలో ధర్మానతోపాటు జగన్ జైల్‌మేట్ విజయసాయిరెడ్డి చేసిన కబ్జాల సంగతేంటి? విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భూకబ్జాల గురించి చెప్పు జగన్ రెడ్డి. సభలో జగన్‌రెడ్డి పక్కన అటూఇటూ కూర్చున్న భూకబ్జాకోరుల సంగతేంటి? రాత్రికిరాత్రి ఏ ఆత్మ వచ్చి చెబితే జగన్‌రెడ్డికి పరాయి ఆస్తులు, కబ్జాల గురించి తెలిసిందో!

**తొలి పట్టాదార్ పాస్ పుస్తకం ధర్మానకు ఇస్తే బాగుండేది**

జగన్ రెడ్డీ నువ్వు తొలిపట్టాదార్ పాస్ పుస్తకాన్ని సైనికుల భూములు కబ్జా చేసిన ధర్మాన ప్రసాదరావుకి ఇస్తే బాగుండేది. "ధర్మన్నా నువ్వు మంచి ఘనకార్యం చేశావు. అందుకే నీకే మొదటి పట్టాదార్ పాస్ పుస్తకం ఇస్తున్నాను. నువ్వు ఆక్రమించిన భూమిజోలికి ఇకపై ఎవడూ రాడు" అనిచెప్పిఇవ్వాల్సింది. అలానే ఏ2 విజయసాయి, అతని కూతురు, అల్లుడు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, వైసీపీలోని ఇతర కబ్జా బ్యాచ్‌కి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాల్సింది జగన్‌రెడ్డి. అలాచేస్తే ప్రజలకు కూడా నీ సర్వేలు ఏంటో, నీ భూరక్షణ పథకం ఏంటో బాగా అర్థమయ్యేది.

## చంద్రబాబుది అభివృద్ధి ఆలోచన, జగన్‌ది సర్వనాశనం చేసే ఆలోచన

చంద్రబాబు పర్యటనల్లో రోడ్లకుఇరువైపులా జనం బారులు తీరి కనిపిస్తుంటే, జగన్‌రెడ్డి పర్యటనల్లో రోడ్లకు ఇరుపక్కలా బారికేడ్లు దర్శనమిస్తున్నాయి. బారికేడ్ల రెడ్డి బహుచక్కగా నటిస్తుం టాడు. తనకు ఏమాత్రం సరిపోని, సరితూగని విధంగా నీతి కబుర్లు చెప్పి భంగపడుతుంటాడు. ఏ వ్యక్తైతే తెలుగు బిడ్డలకు మంచి భవిష్యత్ ఉండాలని ఆలోచన చేస్తారో అతన్ని చంద్రబాబు నాయుడు అంటారు. ఉన్నసంపదంతా మింగేసి, భవిష్యత్ తరాలకు చిన్న గోచిగుడ్డ కూడా మిగలకూడదనే వాడిని జగన్ రెడ్డి అంటారు. అలా ఆలోచించే జాకీ పరిశ్రమను రాష్ట్రం నుంచి తరిమేసి, ప్రజలకు అండర్ వేర్లు కూడా లేకుండా చేశాడు.

నువ్వు చెప్పే నీతి వాక్యాలకు, చేసే పనులకు ఆకాశా నికి భూమికి ఉన్నంత తేడా ఉందని ప్రజలకు అర్థమైంది జగన్. రాష్ట్రంలో ఉన్న ప్రతి అక్కా, చెల్లి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని ఒక అన్నగా, తమ్ముడిగా, బిడ్డగా ఆలోచన చేసిన వ్యక్తిని చంద్రబాబునాయుడు అంటే, సొంత తల్లి, చెల్లిని అవసరానికి వాడుకుని రోడ్డుపై పడేసిన వ్యక్తిని జగన్ రెడ్డి అంటారు.

ఏపీ ఊళ్లలో ఎవరి పేర్లతో విలువైన భూములు, ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో తెలుసు కోవడానికే జగన్‌రెడ్డి భూభక్ష పథకాన్ని తీసుకొచ్చాడు? జగన్ రెడ్డి కొత్తగా ఇప్పుడు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చేదేంటి? రెవెన్యూశాఖను ప్రక్షాళన చేసి, పారదర్శకంగా పనులుజరిగేలాచేసి, జగన్‌రెడ్డికి పట్టాదార్ పుస్తకంఅంటే ఏమిటో తెలియనప్పుడే చంద్రబాబు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చారు.

**పాస్ పుస్తకంపై నీ బొమ్మేంగి జగన్ రెడ్డీ!**

అంతులేని అవినీతి, అరాచకాలతో నువ్వు సాగిస్తున్న పాలనతో విసిగి వేసారిన జనం నీ బొమ్మతో ఉన్న పాస్ పుస్తకాలను తమ ఇళ్లలో పెట్టుకుంటారని ఎలా అనుకుంటున్నావు జగన్‌రెడ్డి? ఇకపై ప్రజలు వారి భూముల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి. ఎందుకంటే ఈ ముఖ్యమంత్రి మీభూమి ఇకనుంచి నా భూమి అంటున్నాడు. భూముల్ని కాజేసిన దొంగల ముఠాకు నాయకత్వం వహిస్తున్న జగన్ రెడ్డి, సర్వేలు, భూరక్షణల పేరుతో భూముల కబ్జాకు తెరలేపాడు. అందుకే ఆంధ్రప్రదేశ్ భూహక్కుచట్టం-1973కి సవరణలు చేశాడు. జీవోనెం-573 ద్వారా అవకతవకలకు తెరలేపాడు. తెలుగు రాష్ట్రాల్లోని చాలామంది ఇతర దేశాల్లో ఉంటున్నారు. వారి పేరుతో ఉన్న భూముల్ని సర్వేల పేరుతో తూతూ మంత్రంగా ఏదోఒకటి చేసి, వాటిని ఆక్రమించుకోవాలన్నదే జగన్‌రెడ్డి భూకబ్జా ముఠా లక్ష్యం. రాష్ట్రంలో భూములున్నవారు ఎవరైనా, ఎక్కడున్నా అప్రమత్తంగా ఉండి. జగన్‌రెడ్డి భూకబ్జా ముఠా బారి నుంచి మీ భూములను కాపాడుకోవాలని సూచిస్తున్నాం.

**మంత్రివర్గంలోని రావణాసురులు కనిపించడంలేదా?**

పరాయి స్త్రీల మీద కన్నేసిన వారిని రావణాసురులంటారనే నగ్నసత్యం ఏ ప్రేతాత్మ చెబితే జగన్‌రెడ్డికి తెలిసిందో? కేబినెట్‌లోని కాంబాబు,ఆంబోతు రాంబాబు రాసలీలల సంగతేంటి? ఆయన సాగించిన సుకన్యా, సంజనాల పర్వమేంటి? మొన్నటి వరకు మంత్రి పదవి వెలగబెట్టి గంట,అరగంట అన్న అవంతి సంగతేంటి? నిన్నటికి నిన్న కూడా ఆ అరగంట వ్యక్తి రోత పురాణం ప్రజలు విన్నారు కదా. సభ్యసమాజం తలదించుకునేలా అసభ్యకరంగాప్రవర్తించిన ఎంపీ గోరంట్ల మాధవ్ నీకు కనిపించలేదా జగన్‌రెడ్డి? ముందు నీ కేబినెట్, నీపార్టీలో ఉన్న కబ్జాకోరులు, కామాంధులు, బూతుబాబులను కట్టడిచేయ్ జగన్‌రెడ్డీ.

## 16 నెలలు జైల్లో ఉన్న జగన్‌కు, తెలుగువారి ఆరాధ్యదైవంతో పోలికా?

జగన్‌రెడ్డి! నీకూ మహానుభావుడు ఎన్టీఆర్‌కు పోలికా? ఏం అర్హత ఉందని నిన్నునువ్వు తెలుగు వారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్‌తో పోల్చుకుంటున్నావు? నిజంగా నీకు ఎన్టీఆర్‌పై అభిమానముంటే అన్నా క్యాంటీన్లు మూసేస్తావా? ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మారుస్తావా? అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ స్మృతివనం నిర్మాణాన్ని నిలిపేస్తావా? చేయాల్సిన దుర్మార్గాలన్నీచేస్తూ, సిగ్గులేకుండా ఎన్టీఆర్, ఎంజీఆర్‌లతో పోల్చుకుంటావా? వారు నీ మాదిరి జైల్లోచిప్పకూడు తినలేదు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడి, వేల కోట్ల ప్రజల సొమ్ము దిగమింగారా? రేపోమాపో ఏ జైలుకు పోతావో తెలియని జగన్ రెడ్డి నీకు అన్నఎన్టీఆర్ కు పోలికా? స్వర్గీయ నందమూరి తారకరామారావుకి నిజమైన వారసుడు నారా చంద్రబాబు నాయుడు. అన్నగారి బాటలోనే అవినీతి మరకలు లేకుండా అభివృద్ధి, సంక్షేమం కలబోతతో ప్రజలకు సుపరి పాలన అందిస్తున్నది, ఎప్పటికీ అందించేది చంద్రబాబు, తెలుగుదేశంపార్టీయేనని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

# లిక్కర్ స్కామ్ దెబ్బకు ఫోన్ పోయిందని ఏ2 నాటకాలు

- తమ బండారం బయటపడిద్దని భయం
- ఈడీ నాలుగు తగిలిస్తే ఫోన్ దొరికిద్ది
- తాడేపల్లి ప్యాలెస్‌లో ఫోన్ పోవడం ఏంటి?
- తప్పుచేయడం తప్పించుకోవడం ఏ2కి వెన్నతోపెట్టినవిద్య
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్

అమరావతి, నవంబరు 23(చైతన్యరథం): ఏ2 విజయసాయిరెడ్డి లిక్కర్ స్కామ్ నుంచి తప్పించుకోవడానికే తన క్రిమినల్ తెలివితేటలు ప్రదర్శిస్తూ ఫోన్ పోయిందని నాటకాలు ఆడుతున్నాడని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఈడీ అధికారులు ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంటేనే లిక్కర్ స్కామ్ అసలు దొంగలు గుట్టురట్టు చేయగలరు. దొంగబుద్ధితో వ్యవహరిస్తున్న విజయసాయి ఆటకట్టించగలరు. దొంగది దొంగబుద్ధే అన్నట్లుగా ఏ2 విజయసాయిరెడ్డి వ్యవహరిస్తున్నాడు. ఏదైనా నేరమో, పెద్దతప్పో చేయాలనుకున్నప్పుడే నేరస్వభావం ఉన్నవారు, ముందుగా కొన్నితప్పుడు ఆధారాలు సృష్టించి, తప్పించుకోవాలనే ప్రయత్నంలో ఇలాంటి చీప్ ట్రిక్కులు ప్రదర్శిస్తుంటారు. విజయసాయిరెడ్డి ఫోన్ నిజంగానే పోయిందా? లేక జగన్ రెడ్డి దాచేశారా? విజయసాయి ఫోన్ ని జగన్ రెడ్డే తాడేపల్లిప్యాలెస్ నేలమాళిగలో దాచాడనే అనుమానం కలుగుతోంది. లిక్కర్ స్కామ్ బయటపడ్డాకే విజయసాయిరెడ్డి ఫోన్ పోవడంలో ఆంతర్యమేమిటి? పోయిన ఫోన్ లో శరత్ చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డిల లావాదేవీలు, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లావాదేవీలు, ఇతర చీకటి అంశాలు దాగున్నాయనే అనుమానం కలుగుతోంది.

**ఫోన్ లో లిక్కర్ స్కామ్ రహస్యాలు**

సముద్రపులోతుల్లో దాగి ఉండే రహస్యాలను మించిన రహస్యాలు ఏ2 ఫోన్ లో జాగ్రత్తగా ఉండి ఉంటాయి. లిక్కర్ స్కామ్ వాటాల వ్యవహారం, విజయసాయిరెడ్డికి ఎంత? జగన్ రెడ్డికి ఎంత? ఢిల్లీలో ఎవరికి ఎంతెంత పంచారనే వివరాలు కూడా దానిలో ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా అత్యాధునిక సాంకేతికత ఉందని చెప్పుకునే ఐఫోన్ పోవడం అంత ఆషామాషీకాదు. నిజంగానే ఐఫోన్ పోతే అది ఎక్కడుందో తెలుసుకోవచ్చు. పోయిన ఫోన్ కి దర్జాగా విజయసాయి ఫేస్ రికగ్నైజేషన్ ఉండి ఉంటుంది. ఆయన ముఖం వద్ద ఫోన్ పెడితే అదే ఓపెన్ అవుతుంది. అది కూడా సాధ్యంకాకపోతే టెక్నాలజీ తెలిసినవారితో దాన్ని ఓపెన్ చేయించవచ్చు.



**ల్యాప్ టాప్ వాడటంరాదన్న ఏ2**

గతంలో అక్రమాస్తుల కేసులో ఈడీ విచారణ ఎదుర్కొనే సమయంలో విజయసాయిరెడ్డి ల్యాప్ ట్యాప్ వాడటం రాదని చెప్పితప్పించుకోవాలని చూశారు. ఈడీ తననైతనైతిలో విచారించి రెండు పేజీలాగే అప్పీడున్నాడు. తప్పుచేసినప్పుడు వాటికి సంబంధించిన ఆధారాలు దాచడం కూడా నేరమేనని ఐపీసీ, సీఆర్ పీసీ చట్టాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పోయిందంటున్న ఫోన్ వ్యవహారం తేలాలంటే విజయసాయిని ఈడీ అధికారులు వారిదైన స్టైల్లో విచారించాలి. ఈడీ విజయసాయిరెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి పోలీస్ స్టైల్లో విచారిస్తేనే అసలు గుట్టు బయటపడుతుంది. తాడేపల్లి ప్యాలెస్ అంటే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీటీవీలు ఉండే ప్రదేశం. అలాంటిచోట ఫోన్ పోయే అవకాశాలుంటాయా? అక్కడేమైనా దొంగలున్నారా? పాలకులు ఉండే ప్రదేశంలో దొంగలు ఉండటం ఏమిటి? లిక్కర్ స్కామ్ కు సంబంధించిన ముఖ్యమైన సమాచారం ఆ ఫోన్ లో ఉండటంతోనే దాన్ని దాచి నాటకాలు ఆడుతున్నారు. తన అల్లుడిని ఈడీ విచారిస్తున్నప్పుడే విజయసాయి ఫోన్ పోవడం ముమ్మాటికీ తాడేపల్లిప్యాలెస్ రహస్యమే. ఫోన్ వ్యవహారమేకాదు, లిక్కర్ స్కామ్ కు సంబంధించి, విశాఖలో భూమి, తన పార్టీ నేతలు సాగించిన భూకబ్జాలపై కూడా విజయసాయిరెడ్డి నోరువిప్పాల్సిందే.

## రక్తం మరకలు కడిగినంత తేలిగ్గా ఫోన్ పోయిందంటున్నాడు

గతంలో గొడ్డలివేటు వేసి, గొడ్డలిని, నెత్తురి మరకలను కడిగినంత తేలిగ్గా విజయసాయిరెడ్డి ఫోన్ పోయిందని చెప్పి లిక్కర్ స్కామ్ నుంచి బయట పడదామనుకుంటున్నాడు. నేరం చేసిన వాళ్లు ఎప్పటికీ తప్పించుకోలేరు. లిక్కర్ స్కామ్ ఆధారాలు దొరక్కుండా చేసే క్రమంలోనే విజయసాయిరెడ్డి ఫోన్ పోయిందంటున్నాడు. విజయసాయిరెడ్డి ఫోన్ బయటకొస్తే అంతా బయటకొస్తుంది. శరత్ చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డిల పాత్ర, జగన్ రెడ్డి ప్రమేయం, కడపారెడ్ల నివాసాల్లో డబ్బు తరలింపు వంటి వ్యవహారాలన్నీ బయటకొస్తాయి. మొన్నటి వరకు విశాఖపట్నంలో ఉన్న ఏ2 తాడేపల్లికి వచ్చి, మళ్లీ ఢిల్లీ ఎందుకు వెళ్లాడు? తనకు ఏమీ తెలియక, ఏదీ రాదని చెప్పే విజయసాయిరెడ్డి ఫేస్ బుక్, ట్విట్టర్ లాంటి అన్ని సోషల్ మీడియా విభాగాల్లో యాక్టివ్‌గా ఎలా ఉంటున్నాడో కూడా ఈడీ తేల్చాలి. తనకు సంబంధించిన కుంభకోణాలు, ఇతరత్రా అవినీతి వ్యవహారాలు బయటకు వచ్చిన ప్రతిసారీ విజయసాయిరెడ్డి ఇలాంటి అతితెలివితేటలు ప్రదర్శిస్తుంటాడు. విశాఖపట్నం ఆర్థిక నేరగాడు రాజాలా వ్యవహరిస్తున్న విజయసాయిరెడ్డి తన ఫోన్ని అంత తేలిగ్గా పోగొట్టుకుంటాడా? ఆయన చెప్పేది నమ్మదగ్గ అంశమేనా అని జవహర్ ప్రశ్నించారు.

# తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ చదువుతున్న పోలీసు అధికారుల సంఘం నేతలు

**టీడీపీ నేతల ఆగ్రహం**

విజయవాడ (చైతన్యరథం), నవంబర్ 23: ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించి చంద్రబాబునాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్(నాగబాబు), ఉపాధ్యాయ మండలి మాజీ సభ్యుడు వీరంకి గురుమూర్తి అన్నారు.

విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.., చెంగల రాయుడు వ్యాఖ్యలను చంద్రబాబు ఖండించడం పోలీసుల అధికారుల సంఘం నాయకులకి దృష్టికి రాకపోవడం విచారకరమన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి వచ్చిన స్క్రిప్టును పట్టుకొని ప్రెస్ మీట్‌లో మాట్లాడడం చూస్తే పోలీసులు జగన్‌రెడ్డికి బానిసలుగా పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పోలీసులను వైసీపీ నాయకులు బూతులు తిడుతున్నప్పుడు, కాలర్ పట్టుకున్నప్పుడు, పోలీసులపై దాడిచేసినప్పుడు పోలీస్ సంఘం నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు సూరతలపాటి నాగభూషణం పాల్గొన్నారు.



### అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు...

# గొడ్డలిపోటుకు పేటెంట్ జగన్ రెడ్డిది!

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం



అమరావతి(చైతన్యరథం), నవంబర్ 23: అభివృద్ధి, సంక్షేమం అంటే గుర్తొచ్చే పేరు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు...అరాచకం, విధ్వంసం అంటే అందరికీ గుర్తొచ్చే పేరు జగన్ రెడ్డిది, చిన్నాన్న గొడ్డలి పోటు అంటే గుర్తొచ్చేది, గొడ్డలికి పేటెంట్ జగన్‌రెడ్డిదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో సోమిరెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబుపై సిఎం జగన్ చేసిన వ్యాఖ్యలను సోమిరెడ్డి తీవ్రంగా స్పందించారు. మీకే వలంటీలతో కోడికత్తులు, గొడ్డలిపోట్లతో అధికారం చేజిక్కించి ఎవరంటే గుర్తుకొచ్చే పేరు జగన్‌రెడ్డి, రాష్ట్రం దుర్మార్గుల చేతుల్లోకి వెళ్లిందని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆనాడు చంద్రబాబును మేం ఎన్నుకుంటే, ఎన్టీఆర్ కొంపముంచి, ఎన్టీఆర్కు వెన్నుపోటు పొడిచిన లక్ష్మీపార్వతికి పేరు జగన్ రెడ్డి పదవులు కట్టబెట్టారు. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్దిచెప్తారు. మూడున్నర సంవత్సరాల పాలనలో రెండు లక్షల కోట్ల అవినీతి జరిగిందంటే గుర్తుకొచ్చే పేరు జగన్ రెడ్డిది, ఐదు బంగ్లాలు, భారీ భవనాలు అనుభవిస్తున్న ముఖ్యమంత్రి అంటే గుర్తొచ్చేది జగన్‌రెడ్డి, వైఎస్ హయాంలో వేల కోట్లు దోచుకుని భారీ భవనాలు, బంగ్లాలు నిర్మించింది ఎవరంటే జగన్ రెడ్డే గుర్తుకొస్తారు. రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడినట్లు, సీబీఐ ఛార్జ్ షీట్ అన్నా, చంచల్ గూడా జైల్ అన్నా గుర్తొచ్చేది సీఎం జగన్ రెడ్డి. బందిపోట్లతో పోల్చుకోవాల్సిన జగన్ ఎన్టీఆర్, వెంకటేశ్వరతో పోల్చుకోవడం విడ్డూరంగా ఉందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుయ్యబట్టారు.

### ముఖ్యమంత్రి సభలో మహిళలను

# అవమానించడంపై తెలుగుమహిళల నిరసన



కాకినాడ (చైతన్యరథం), నవంబర్ 23: నర్సాపురం ముఖ్యమంత్రి సభలో మహిళలకు ఘోరమైన అవమానం జరిగిందని కాకినాడ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సుంకర పావని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిఎం సభలో మహిళల అవమానానికి నిరసనగా కాకినాడ సంతచెరువు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నల్లరిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ....నిన్న నరసాపురంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో భారతదేశంలో ఎక్కడ మహిళలకు జరగని అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. 151 సీట్లు గెలుచుకున్న పిరికిపంద జగన్మోహన్ రెడ్డి నల్ల వస్త్రాలలో భయపడి సభలో నిరసన తెలుపుతారని చున్నీలు ఎక్కడ వాడుతారో అని భయంతో ముస్లిం మహిళలు పవిత్రంగా భావించి తన శరీరాన్ని కప్పుకునే వస్త్రం బురఖా, అలాగే హిందూ మహిళలు తన శరీరాన్ని కప్పుకునే వస్త్రం చున్నీ తీసి బహిరంగ సభ ప్రాంగణంలోకి రావాలన్న నిబంధన పెట్టడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా విజయవాడలో వైసీపీ మహిళా నేత వస్త్ర వ్యాపారం ముసుగులో తన వద్దకు వచ్చిన కొందరు యువతులను వ్యభిచార వృత్తిలోకి దింపడం దారుణమన్నారు. ఇంతదారుణం జరుగుతుంటే మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్ర మహిళలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.



### విజయనగరంలో ఆందోళన

ముఖ్యమంత్రి సభలో మహిళలకు అవమానం జరగడంపై విజయనగరం పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యాన విజయనగరంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి అనురాధ బేగం, నెల్లిమర్ల నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు చిల్ల పద్మ, పార్లమెంట్ మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి కొండు ఉమ, పార్లమెంట్ మహిళ కార్యదర్శి కొండ హైమావతి, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి కోట్ల సునీత, పూసపాటిరేగ మండలం మహిళ అధ్యక్షురాలు పీతల మంగమ్మ,సిమెహెచ్ సుజాత పాల్గొన్నారు.

# డిసెంబర్ 5న కలెక్టరేట్ల ఎదుట నిరసన ప్రదర్శనలు

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్
- సీతమ్మధారలో ఎస్సీ హాస్టల్ సందర్శన



విశాఖపట్నం (చైతన్యరథం), నవంబర్ 23: రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ శాఖ వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబరు 5న అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు ఎం.వి. ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యం లో సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా సీతమ్మధార ప్రాంతంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌ను ప్రణవ్‌గోపాల్ బుధవారం సందర్శించారు. హాస్టల్‌లో త్రాగునీరు లేక బాత్రూంకు వాడే నీరే త్రాగునీరుకు వాడుతున్నామని పిల్లలు ఆవేదన వ్యక్తం చేశారు. బాత్రూంలు చాలా అధ్వానంగా ఉన్నాయని, నెలకు ఒక్కసారి మాత్రమే క్లీన్ చేస్తున్నారని తెలిపారు. నాణ్యత లేని భోజనం, చెడిపోయిన గుడ్లు రోజూ పెడుతున్నారని,ట్రంక్ పెట్టెలు, కాస్మెటిక్ చార్జీలు ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఈ నెల 30వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంక్షేమ హాస్టళ్ల పోరు బాట కొనసాగుతుందని, అన్ని వసతిగృహాలను సందర్శించి ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని, పరిష్కారమయ్యే వరకు పోరాడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేష్మారి వేణు గోపాల్, పార్లమెంట్ అధ్యక్షుడు ఎస రతన్ కాంత్, అవినాష్, కిరణ్, ప్రీతం, తదితరులు పాల్గొన్నారు.

**కొయ్యలగూడెంలో..**

టీఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా కొయ్యలగూడెం గ్రామ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని టీఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇంచార్జి పాలేపల్లి సతీష్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మాట్లే మణి, ఏలూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పాలేపల్లి పవన్ కుమార్, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తంగెళ్ల రాజేష్, జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు గారి చైతన్య, ప్రధాన కార్యదర్శి నాయుడు పవన్, ఉపాధ్యక్షులు అడగాళ్ల జగత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**తిరువూరులో పోలీసుల అత్యుత్సాహం**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించేందుకు వెళ్లిన టీఎన్ఎస్ఎఫ్ నేతలను రెసిడెన్షియల్ స్కూల్ ఇంచార్జి కోటిరెడ్డి పోలీసులతో అక్రమంగా అడ్డుకున్నారు. విద్యార్థి నేతలను గేటు బయటికి నెట్టి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీపర్ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధులు చావా సతీష్, కొండపాటి విజయ్, రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి షరీఫ్ చరణ్ బాపూజీ, అఖిల్ నియోజకవర్గ నాయకులు శేఖర్, సిహాల్ ఉదయ్ అజయ్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఆదోనిలో..**

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యాన సంక్షేమ హాస్టళ్లో పోరుబాట కార్యక్రమంలో భాగంగా కర్నూలుజిల్లా ఆదోని ఎస్సీ హాస్టల్ ను కర్నూలు జిల్లా టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు రామాంజనేయులు, ఆదోని టీ ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజక వర్గ అధ్యక్షులు చిప్ప జయ సూర్య ,ప్రధాన కార్యదర్శి బజ్జేవల్లి సూర్య,ఆదోని ఉపాధ్యక్షులు రాజు,కార్యదర్శి అబ్దుల్,అక్బర్ కళాశాల ప్రెసిడెంట్ రవి, గౌతం, వెంకీ, వీరేంద్ర, రామాంజి, వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అల్లూరి సీతారామరాజు జిల్లాలో..**

సంక్షేమ హాస్టల్ పోరుబాట 3వ రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం బాకూరు పంచాయితీలో గల బాకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం బుధవారం సందర్శించింది. హాస్టల్లో విద్యార్థి నాయకుల సందర్శనను నిషేధిస్తూ రాజశేఖర్ బండే జారీచేసిన ఉత్తర్వులను టీఎన్ ఎస్ఎఫ్ నిరసించింది. తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా జి.మాడుగుల గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టి.ఎన్.ఎస్. ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి వనుగు ప్రసాద్, తెలుగుదేశం జి.మాడుగుల నాయకులు రాంబాబు, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**పామర్రులో..**

సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమంలో పామర్రులోని సంక్షేమ హాస్టల్ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బుధవారం పరిశీలించారు. అక్కడ విద్యార్థులు పడుతున్నటువంటి ఇబ్బందులు అన్ని తెలుసుకున్నారు. కృష్ణా జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, పామర్రు నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గోళ్ళ శివ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వంశీ, మణికంఠ, నాగేంద్రబాబు, వెంకటేశ్వరరావు సురేంద్ర, యువతేజ, భాను తదితరులు పాల్గొన్నారు.

**రాజానగరం మండలంలో..**

రాజమండ్రి పార్లమెంటు పరిధిలోని రాజానగరం మండలంలో సంక్షేమ హాస్టళ్లను టీఎన్ ఎస్ఎఫ్ నేతలు బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ లోకల్ కోఆర్డినేటర్ అజయ్ రత్నాకర్, రాజమండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ తెరపల్లి సాయి దీపక్, రాజానగరం అసెంబ్లీ ప్రెసిడెంట్ కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

**రైల్వేకోడూరులో..**

రైల్వేకోడూరులోని ఎస్సీ,బి.సి బాలుర వసతి గృహాలను టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, రైల్వే కోడూరు టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పత్తిపు శివకుమార్, మండల నాయకులు అనిల్, సాయికుమార్, సురేష్ బాబు, అజిత్,గోపాలకృష్ణ, బాలాజీ బాబు,శివశంకర్,శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**బాపట్లలో..**

బాపట్ల పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మొప్పు శరత్‌చంద్ర ఆధ్వర్యంలో సంక్షేమహాస్టల్ పోరుబాటలో భాగంగా బుధవారం బాపట్ల టౌన్‌లోని ప్రభుత్వ గిరిజన కాలేజి హాస్టల్ హాస్టల్‌ని టీఎన్ ఎస్ఎఫ్ నేతలు బుధవారం సందర్శించారు.విద్యార్థులతో కలసి భోజనం చేసి రాత్రికి అక్కడే బసచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల టీఎన్ ఎస్ఎఫ్ నాయకులు యేసుబాబు రాంబాబు, బాపట్ల పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ వనిత గోపి, వేమూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు లోటుగడ్డ ఆనంద్, ఉమారెడ్డి వెంకటేష్, తుమాటి రత్న పాల్, ఉదర దేవేందర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరులో..**

సంక్షేమ హాస్టళ్ల పోరు బాట కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం-1 (ఆనంద నిలయం) హాస్టల్ ను టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సందర్శించి విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగనూరు సురేష్ రెడ్డి, టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పొందూరు రాజేష్ నాయుడు, పార్లమెంట్ కార్యదర్శి భాను ప్రకాశ్, ఉపేంద్ర, ఈశ్వర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.






# చేసిన అభివృద్ధినే ప్రజల్లోకి తీసుకెళదాం!

- త్వరలో ఇంటింటికీ తెలుగుదేశం పేరుతో కార్యక్రమం
- 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీచేస్తాం
- చేవెళ్ల పార్లమెంటు సమీక్షలో కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 23: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామగ్రామాన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలనే ప్రజల్లోకి తీసుకెళదాం, ఇందుకోసం కార్యకర్తలంతా సమాయత్తం కావాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చేవెళ్ల పార్లమెంటు అధ్యక్షుడు గొడెం సుభాష్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టి.టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికీ తెలుగుదేశం పేరుతో త్వరలో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు చెప్పారు. అలాగే సర్పంచ్ లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ అభ్యర్థులను త్వరలో నిర్ణయిస్తామని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసే కార్యకర్తలనే అభ్యర్థులుగా ఎంపిక చేస్తామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ పోటీచేస్తుందని చెప్పారు. ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి చెప్పుకోవడానికి కొండంత ఉంది. చేవెళ్ల పార్లమెంటులో అభివృద్ధే కనబడుతోంది. హైటెక్ సిటీ, హైదరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలన్నీ ఈ పరిధిలోనే ఉన్నాయి. చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధిని చెప్పుకుంటూ పోతే చాలని అన్నారు. టీడీపీకి సైనికుల్లాంటి స్వచ్ఛమైన కార్యకర్తలున్నారు, గ్రామస్థాయినుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించాం, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రాష్ట్రవ్యాప్తంగా రెపరెపలాడబోతోందని అన్నారు.

### నమూనా పార్లమెంటుగా చేవెళ్ల:కావుల

పొలిట్ బ్యూరో సభ్యుడు కావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని మొయినాబాద్ మండలాన్ని ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నమూనా మండలంగా తీర్చిదిద్దారని తెలిపారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి ఇప్పుడు చేవెళ్ల పార్లమెంటును నమూనా నియోజకవర్గంగా తయారుచేస్తామని చెప్పారు. దేశంలో చంద్రబాబునాయుడు సూచనలతో వాజ్‌పేయి చేపట్టిన టెలికం సంస్కరణల ఫలితమే నేడు అట్టడుగు స్థాయికి కూడా మొబైల్ సేవలు అందుతున్నాయని తెలిపారు. చంద్రబాబు సూచనల వల్లే గోల్డెన్ క్వాడ్రి లేటరల్ జాతీయ రహదారులు అందుబాటులోకి వచ్చాయన్నారు. అశోక్ గజపతిరాజు సివిల్ యావియేషన్ మంత్రిగా ఉన్న సమయంలో ఉడాన్ పథకం కింద దేశవ్యాప్తంగా అనేక ఎయిర్ పోర్టులు ఆధునీకరించడమేగాక కొత్త ఎయిర్ పోర్టులు వచ్చాయన్నారు. తెలుగుదేశం పార్టీ అవసరాన్ని ప్రజలకు వివరించి ఓటర్లను టీడీపీ వైపు మొగ్గుచూపేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజూనాయక్, షేక్ షరీఫ్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి మ్యాదరం రామేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.చంద్రయ్య, ఖానుస్తాన్, చేవెళ్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొమిరి వెంకట్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి దివాకర్, కాందూరు ఇన్‌చార్జి సూరసింగ్ రాథోర్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్ చార్జి జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి భవ్య వెంకటేష్ గౌడ్, పౌరం తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్‌ను కలిసిన జ్ఞానేశ్వర్

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 23: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ను టి.టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. త్వరలో సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించనున్న లోకేష్ ను జ్ఞానేశ్వర్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. పాదయాత్రకు తెలంగాణ తెలుగుదేశం తరపున సహకారాన్ని అందిస్తుందని తెలిపారు.

## నర్సాపూర్ ఇన్‌చార్జిగా హనుమంతు వెంకటరమణ

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 23: మెదక్ పార్లమెంటు పరిధిలోని నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జిగా హనుమంతు వెంకటరమణ నియమితులయ్యారు. టి.టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. తొలుత పెద్దఎత్తున సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టి, తర్వాత గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.





# టచ్ ఎ లైఫ్ ఆధ్వర్యంలో వరల్డ్ కైండ్ నెస్ డే

## హాజరైన ప్రపంచస్థాయి ప్రముఖులు

కాలిఫోర్నియా, టచ్ ఎ లైఫ్ ఆధ్వర్యంలో టాల్ వరల్డ్ కైండ్ నెస్ డేని వేడుకలు శాంతా క్లారా కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు జరిగాయి. మన చుట్టూ ఉండే సామాజిక అంశాలపై అవగాహన కల్పించి, దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాన్ని సూచించేలా చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. పేదరికం, ఆరోగ్యం, నిరక్షరాస్యత వంటి సమస్యలపై చర్చసాగింది. ప్రముఖ విద్యావేత్త మేరియల్ సెరాపియో, రచయిత్రి యూలిన్ లీ వంటి నిపుణులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.




క్రిస్ సేలం, లెక్ లెం వర్త్, ఫ్రెడ్ లోవర్ వంటి ప్రపంచ స్థాయి ప్రముఖులు తమ జీవితం, అనుభవాలు, అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రథమ్, అక్షయ పాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలు స్థాపన ఏర్పాటుచేసి తమలక్ష్యాలను వివరించారు. విక్టర్ సూర్యదేవర, కాత్యాయని వంటి నిపుణులు యువతను సామాజిక ఆవిష్కర్తగా మార్చే వైపుద్వారాను అందించారు. తమ సేవతో సమాజం మీద ప్రభావం చూపిన వ్యక్తులు, సంస్థలకు ఈ సందర్భంగా అవార్డులను అందించారు. కోవిడ్ సమయంలో అసాధారణమైన సాయం చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త రవి పులి ఈఅవార్డును అందుకున్న వారిలో ఉన్నారు.

ఈ సందర్భంగా దేశ, విదేశాల కళలతో నిర్వహించిన కాన్సర్ట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ గాయకులు హేమచంద్ర, వైష్ణవి,వేణు కుమార్, సుమంగళి పాల్గొన్న ఈ కాన్సర్ట్ చూసేందుకు వందల మంది ప్రేక్షకులు కన్వెన్షన్ సెంటర్‌కు వచ్చారు. సెనెటర్ దేవ్ కోర్టిస్, ఇండియా కాన్సులేట్ జనరల్ డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, శాంతా క్లారా కౌన్సిల్ సభ్యులు రాజ్ చాహల్, శాంతా క్లారా మేయర్ లిసా గిల్మోర్, శాంతా క్లారా కౌన్సిల్ మెంబెర్ కతి వాతనబి శాంతా క్లారా కౌన్సిల్ సభ్యులు లిండా సెల్, డబ్లిన్ స్పెషల్ డిస్ట్రిక్ట్ డైరెక్టర్ అరుణ్ గోయల్, శాన్ రామన్ వైస్ మేయర్ శ్రీధర్ వెరోస్,హేవార్డ్ కౌన్సిల్ సభ్యులు ఐషా వాహబ్, శాంతా క్లారా కౌంటీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ ట్రస్టీ పాటీ క్లైసీ,ప్రముఖ పారిశ్రామిక వేత్తలు జయ రాంకోమటి,రామిరెడ్డి,శ్రీనివాసరావు,కుమార్ శ్రీపాదం, ప్రసాద్ వాసరి,సిలికాన్ ఆంధ్ర ఛైర్మన్ ఆనంద్ కూచిభొట్ల, వైస్ ఛైర్మన్ దిలీప్ కొండిపర్తి, స్థానిక ప్రముఖ నాయకులు కిరణ్ ప్రభ, రమేష్ తంగెళ్లపల్లి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. మానవత్వాన్ని పంచేలా,పెంచేలా ఇలాంటి ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలన ఆలోచనే అపూర్వమని ప్రముఖులు ప్రశంసించారు. టచ్ ఎ లైఫ్ వ్యవస్థాపకులు సాయి గుండవల్లి, పీజు గుండవల్లి, టీమ్, ట్రస్టును అభినందించారు.






## జాతీయం
NATIONAL NEWS

# ఈసీగా అరుణ్ గోయెల్ నియామకం ఫైలు సమర్పించాలి

## కేంద్రానికి సుప్రీం కోర్టు ఆదేశం



న్యూఢిల్లీ, నవంబరు 23: భారత ఎలక్షన్ కమిషనర్(ఈసీ)గా అరుణ్ గోయెల్ నియామకానికి సంబంధించిన ఫైలును తమకు సమర్పించాలని సుప్రీం కోర్టు బుధవారం కేంద్రాన్ని కోరింది. దీనిపై గురువారం కూడా విచారణ కొనసాగనుంది.

1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అరుణ్ గోయెల్ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే ఈనెల 19న కేంద్రం ఆయనను ఈసీగా నియమించింది. జస్టిస్ కేఎం జోసెఫ్ సారథ్యంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఈ నియామకంలో ఏదైనా 'మతలబు' జరిగిందా అనే విషయాన్ని తాము తెలుసుకోవాలని అనుకుంటున్నట్లు తెలిపింది. ఎన్నికల కమిషనర్లను నియమించేందుకు స్వతంత్ర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరుగుతుండగా, అరుణ్ గోయెల్ నియామకాన్ని లాయర్ ప్రశాంత్ భూషణ్ ప్రస్తావించారు. గత గురువారం వరకూ ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయి అధికారిగా అరుణ్ గోయెల్ ఉన్నారని, అకస్మాత్తుగా ఆయన శుక్రవారం పదవీ విరమణ చేసి వెంటనే ఈసీగా నియమితులయ్యారని వివరించారు. నిజానికి ఆయన 60 ఏళ్ల వయస్సులో డిసెంబర్ 31న రిటైర్ కావాల్సి ఉందని చెప్పారు. మే నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉందని,గోయెల్ నియామకానికి వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ తాను దరఖాస్తు చేసుకున్నట్లు ధర్మాసనానికి తెలిపారు. ప్రశాంత్ భూషణ్ వాదనపై ప్రభుత్వ లాయర్, అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి తన వాదన వినిపించారు. వ్యక్తిగతంగా దీనిని పరిగణించరాదన్నారు. ఆయన వ్యక్తం చేసిన అభ్యంతరాన్ని కోర్టు తోసిపుచ్చింది. ఈ విషయాన్ని తాము ప్రతికూల దృష్టితో చూడటం లేదని, అంతా సవ్యంగా జరిగినట్లు చెబుతున్నప్పటికీ తమకు రికార్డులు కావాలని, గురువారం వరకు మీకు వ్యవధి ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఎన్నికల కమిషనర్లను నియమించేందుకు అనుసరిస్తున్న విధానం ఏమిటో కోర్టుకు తెలియాలని ధర్మాసనం పేర్కొంది.



## సుప్రీంకోర్టులో నాలుగు ప్రత్యేక ధర్మాసనాలు

న్యూఢిల్లీ, నవంబరు 23: క్రిమినల్, ప్రత్యక్ష, పరోక్ష పన్నులు, భూసేకరణ, మోటారు ప్రమాదాల క్లెయిమ్ల ట్రిబ్యునల్ వ్యవహారాలకు సంబంధించిన నాలుగు అంశాలపై విచారణ జరిపేందుకు అత్యున్నత న్యాయస్థానంలో నాలుగు ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు చేయనున్నట్లు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్ తెలిపారు. సుప్రీంకోర్టు పనితీరు మరింత సజావుగా సాగేందుకు ఈ ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన బుధవారం చెప్పారు. వచ్చేవారం నుంచి ఈ ధర్మాసనాలు విచారణ ప్రారంభిస్తాయన్నారు .

భారత సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చంద్రచూడ్ గత వారంలో ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ముందు లిస్టింగ్ కేసుల అంశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వడంపై తాము దృష్టి సారించనున్నట్లు చెప్పారు. అవసరమైతే లిస్టింగ్ షెడ్యూల్ కంటే ముందుగానే కేసులను విచారణకు ముందుకు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. దేశానికి సేవ చేయడమే తన ప్రాధాన్యం అని, అది సాంకేతికత లేదా రిజిస్ట్రీ సంస్కరణలు లేదా న్యాయపరమైన సంస్కరణలు ఏవైనా కావొచ్చని చెప్పారు. భారతదేశ పౌరులందరికీ రక్షణగా ఉంటామన్నారు.

## తల్లి, తండ్రి, చెల్లి, అమ్మమ్మలను

# హత్యచేసి ఘాతకుడు



తల్లి, చెల్లి మధ్యలో హంతకుడు కేశవ్

న్యూఢిల్లీ, నవంబరు 23: ఢిల్లీలోని పాలం ప్రాంతంలో మాదకద్రవ్యాలకు బానిసైన కేశవ్ అనే యువకుడు మంగళవారం రాత్రి తల్లి, తండ్రి, చెల్లి, అమ్మమ్మలను కత్తిపోట్లతో దారుణంగా హత్యచేశాడు. పారిపోయే ప్రయత్నించిన కేశవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దారుణ ఘటన దేశరాజధాని నగరంలో తీవ్ర సంచలనమైంది. ఓ ఇంట్లోంచి అరుపులు, కేకలు వినిపిస్తున్నట్లు ఇరుగు పొరుగు వారు రాత్రి 10.30గంటలకు పాలం పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి చెప్పారు. దాంతో పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లారు. అప్పటికే కుటుంబంలోని నలుగురు వ్యక్తులు రక్తం మడుగులో పడి ఉన్నారు. బాత్‌రూంలో కేశవ్ తల్లిదండ్రుల మృతదేహాలు, బెడ్‌రూమ్‌లో సోదరి, అమ్మమ్మ మృతదేహాలు పడిఉన్నాయి. పారిపోయేందుకు ప్రయత్నించిన హంతకుడు కేశవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

స్థానికుల కథనం ప్రకారం కేశవ్ మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డాడు. అతను డ్రగ్స్ అడిక్షన్ సెంటర్ నుంచి ఇటీవలే ఇంటికి వచ్చాడు. దీపావళి దగ్గర నుంచి అతనికి సరైన సంపాదనలేదు. ప్రతి రోజూ కుటుంబ సభ్యులతో కేశవ్ గొడవ పడేవాడు. పదునైన కత్తితో నలుగురు కుటుంబ సభ్యుల గొంతులు కోయడమే కాక పలుమార్లు కత్తితో పొడిచినట్లు పోలీసులు తెలిపారు. మృతులను కేశవ్ తండ్రి దినేష్‌కుమార్ (42), తల్లి దర్శన్ సైనీ (40), చెల్లి ఊర్వశి (22), అమ్మమ్మ దీవానో దేవి(75)గా గుర్తించారు. అరగంట వ్యవధిలో కేశవ్ అందరినీ చంపేశాడని స్థానికులు తెలిపారు. కేశవ్ మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 302(హత్యానేరం) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి క్షిపణిదాడి

**యుఎన్‌లో నేడు జెలెన్స్కీ అత్యవసర ప్రసంగం**

ఐక్యరాజ్యసమితి: పొరుగున ఉన్న మాల్డోవాలో బ్లాక్‌అవుట్‌కు కారణమైన రష్యా తాజా క్షిపణి దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ బుధవారం అత్యవసర యుఎన్ భద్రతా మండలి సమావేశంలో ప్రసంగిస్తారని దౌత్యవేత్తలు తెలిపారు. ఉక్రెయిన్‌లో తాజాగా రష్యా 70కిపైగా క్షిపణిదాడులకు పాల్పడింది. ఈ నేపథ్యంలో న్యూయార్క్ లో సాయంత్రం 4 గంటలకు ప్రసంగం ప్రారంభమవుతుంది. పౌరుల హత్య, పౌర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం వంటి తీవ్రమైన నేరాలకు అంతర్జాతీయ సమాజం గట్టిగా స్పందించాలని జెలెన్ స్కీ విజ్ఞప్తి చేస్తున్నారు. సమావేశాన్ని అభ్యర్థిస్తూ కౌన్సిల్ అధ్యక్షుడికి రాసిన లేఖలో తాజా దాడులతో రష్యా...ఉక్రెయిన్ పౌరసమాజంపై మరోక ఉగ్రవాద చర్యకు పాల్పడ్డారని తెలిపారు. ఇప్పటికే రష్యా క్షిపణి దాడులు ఉక్రెయిన్ విద్యుత్ గ్రిడ్‌ను దెబ్బతీయగా, అనేక మంది మరణించారు. గ్రిడ్ నుండి మూడు అణు విద్యుత్ కేంద్రాలు వేరుచేయబడ్డాయి. రష్యా దళాలు బుధవారం దేశవ్యాప్తంగా లక్ష్యాలపై 70 క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించాయని, దాడి డ్రోన్‌లను మోహరించినట్లు ఉక్రెయిన్ మిలిటరీ తెలిపింది.

## ఇండోనేషియా భూకంపంలో 268కి పెరిగిన మృతుల సంఖ్య




ఇండోనేసియా: ఇండోనేసియాలోని ప్రధాన ద్వీపం జావాలో సంభవించిన భూకంపంలో మరణించిన వారి సంఖ్య మంగళవారానికి 268కి పెరిగింది. శిథిలాల్లో చిక్కుకుని ప్రాణాలతో బయటపడిన వారి కోసం వెదుకులాట ప్రారంభించారు. ఇండోనేసియాలోని అత్యధిక జనాభా కలిగిన ప్రావిన్స్ పశ్చిమ జావాలో కూలిన భవనాల నుండి గుట్టలుగా శవాలు బయటపడ్డాయి. కష్టతరమైన ప్రాంతాల్లో శిథిలాల కింద ఇంకా ప్రాణాలతో బయటపడిన వారిని రక్షించే ప్రయత్నాలు మారాయి. సోమవారం 5.6 తీవ్రతతో సంభవించిన భూకంపం కేంద్రం సియాంజూర్ పట్టణానికి సమీపంలో ఉంది. ఇక్కడ చాలా మంది మరణించారు, వందలాది మంది గాయపడ్డారు. భవనాలు కూలిపోవడం, కొండచరియలు విరిగిపడటం వల్ల చాలా మంది శిథిలాల్లో చిక్కుకున్నారు. మరణాల సంఖ్య మంగళవారం తర్వాత నాటకీయంగా 162 నుండి 268కి పెరిగింది, ఇండోనేసియా జాతీయ విపత్తు ఉపశమన సంస్థ అధిపతి సుహర్యాంటో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాజా మృతులను ధృవీకరించారు. కనీసం 151 మంది తప్పిపోయారని, 1,000 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు.

"బాధితులను వెతకడం, తరలించడంపై దృష్టి సారించాం, అదే తమ ప్రథమ ప్రాధాన్యతగా తెలిపారు, సియాంజూర్ సమీపంలోని ఒక గ్రామంలోని శ్మశానవాటికలో భూకంపం సంభవించినప్పుడు ఇంటిని నిర్మిస్తుండగా 48 ఏళ్ల హసన్ మృతిచెందారు.

## వర్జీనియా వాల్ మార్ట్ స్టోర్‌లో దుండగుల కాల్పులు

**10మంది మృతి, పలువురికి గాయాలు**

వర్జీనియా: అమెరికాలో వరుసగా కాల్పుల ఘటనలు కలకలం రేపుతున్నాయి. తాజాగా వర్జీనియాలోని చీసాపీక్‌లోని వాల్‌మార్ట్ స్టోర్‌లో జరిగిన కాల్పుల్లో 10 మంది మరణించారు. అనేకమందికి గాయపడినట్లు తెలుస్తోంది. కాల్పుల ఘటన గురించి సమాచారం అందుకున్న చెసాపీక్ పోలీసులు.. వెంటనే వాల్‌మార్ట్ వద్దకు చేరుకున్నారు. ఈ ఘటనలో దాదాపు 10 మంది మరణించారని.. చాలా మంది గాయపడ్డారని చెసాపీక్ పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తి చనిపోయాడని పోలీసులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి భవనం నుండి దూరంగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. కాల్పులకు సంబంధించి కారణాలు తెలియరాలేదన్నారు. మంగళవారం రాత్రి 10:12 గంటల ప్రాంతంలో తమకు కాల్పుల గురించి సమాచారం అందిందని తెలిపారు. సంఘటన అనంతరం వాల్‌మార్ట్ స్టోర్ వెలుపల భారీ పోలీసు బలగాలు మోహరించారు. కాల్పులు జరిపిన వ్యక్తి స్టోర్ మేనేజర్ అని సంఘటన స్థలంలో ఉన్న వ్యక్తులు చెప్పారు. మేనేజర్ బ్రేక్ రూమ్‌లోకి ప్రవేశించి ఇతర స్టోర్ ఉద్యోగులపై కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఆ తరువాత అతను కూడా తుపాకీ తనపైన తిప్పుకుని కాల్చుకున్నట్లు సమాచారం. దుకాణం లోపల కాల్పులు జరిగినట్లు భావిస్తున్నామని.. అనుమానితుడు ఒంటరిగా ప్రవర్తించాడని అధికార ప్రతినిధి లియో కోసిన్స్కీ తెలిపారు. అమెరికాలో గత కొంతకాలంగా సామూహిక కాల్పులు ఆగడం లేదు. ప్రతిరోజూ అమెరికాలోని ఏదో ఒక నగరం నుంచి కాల్పుల వార్తలు వస్తున్నాయి. రెండు రోజుల క్రితం కొలరాడో స్ప్రింగ్స్‌లోని గే నైట్‌క్లబ్‌లో ఒక దుండగుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా.. 18 మంది గాయపడ్డారు. తాజాగా జరిపిన కాల్పుల్లో 10 మంది మరణించడం అక్కడి ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.





# తెనాలిలో విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన

తెనాలి(చైతన్యరథం), నవంబర్ 23: తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యాన తెనాలిలో నిరసన చేపట్టారు. స్థానిక చెంచుపేటలోని రమేష్ చంద్ర విగ్రహం వద్ద నుండి కరెంట్ ఆఫీసు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటితో పాటు నక్కా ఆనందబాబు, గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థులకు తాతయ్య పరామర్శ



జగ్గయ్యపేట (చైతన్యరథం), నవంబర్ 23: జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సమీపంలోని గ్రీన్ టెక్ కెమికల్ ఫ్యాక్టరీ నుండి వచ్చే వాయువుల కారణంగా అస్వస్థతకు గురైన నేపథ్యంలో మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బుధవారం విద్యార్థులను పరామర్శించారు. అనంతరం పాఠశాలకు దగ్గరలో ఉన్న కెమికల్ ప్లాంట్ వ్యర్థాలను పరిశీలించారు. వాటిని నివారించడంలో యాజమాన్యం, అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంవల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మరోమారు ఇటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్యాక్టరీ వ్యర్థాల కారణంగా బోరు వాటర్‌లో దుర్వాసన వస్తోందని, రాత్రిపూట నిద్ర కూడా పట్టడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పిన మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేదు

- జెసి అస్మిత్ రెడ్డి



తాడిపత్రి (చైతన్యరథం) నవంబర్ 23: ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పిన మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేదని తాడిపత్రి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తాడిపత్రి పట్టణం 3వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచను, విద్యుత్‌రంగాన్ని మెరుగుపరుస్తాన ని చెప్పిన జగన్‌రెడ్డి మోసంచేశారన్నారు. అన్ని వస్తువుల ధరలను ఆకాశాన్నంటేలా చేశారన్నారు. రాష్ట్రం లో పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుగా ఉందన్నారు. సామాన్యులు బతికే పరిస్థితులు లేవన్నారు. సామాన్యుల బతుకులు బాగుపడాలంటే మళ్లీ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని ప్రజలు వీధిసమస్యలను తెలుపగా, త్వరలోనే పూర్తిగా పరిష్కారంచేస్తామని అస్మిత్ తెలిపారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే ఆనందం

**టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



అనపర్తి (చైతన్యరథం), నవంబర్ 23: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే ఆనందం ఉంటుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని పెదపూడి మండలం గొల్లల మామిడాడలో అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబానికి తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రూ.10,000/- ఆర్థిక సహాయం అందించారు. తెలుగుదేశం హయాంలో నిరాశ్రయులైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ వచ్చింది. అదేరీతిన ప్రస్తుతం కూడా పెదపూడి మండలం గొల్లలమామిడాడలో కూడా ఆదుకోవడం జరిగిందన్నారు. అనంతరం నిరాశ్రయులైన కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక సహాయంతో పాటు బియ్యం బస్తాను అందించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు కృష్ణ, తూర్పు గోదావరి జిల్లా TNTUC ఉపాధ్యక్షులు గణేష్‌రెడ్డి, అనపర్తి నియోజకవర్గ వాణిజ్యవిభాగ కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బారెడ్డి, అప్పారెడ్డి, వెంకన్నబాబు,గ్రామ శాఖ అధ్యక్షులు శివరామారెడ్డి, రాంబాబు,అనపర్తి నియోజకవర్గ తెలుగురైతు కార్య నిర్వాహక కార్యదర్శి వెంకట రమణ,శేఖర్, బొరుబు,వీరబాబు,సాయి,గ్రామనాయకులు పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై శిక్షణ



పెనుగొండ(చైతన్యరథం), నవంబర్ 23: పెనుకొండ, హిందూపురం నియోజకవర్గాల పరిధిలోని మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, సర్పంచ్‌లతో సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బికె పార్థసారథి హిందూపురంలోని కార్యాలయంలో సమావేశమయ్యారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి నియోజకవర్గాల్లో చేపట్టబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని ప్రజలను చైతన్యపరచాలని కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగుతున్న అరాచకపాలనను ఎండగట్టడమే కార్యక్రమ ముఖ్యోద్దేశమని తెలిపారు.



హంద్రీనీవాకు నీళ్లు వదలాలంటూ

## జితేంద్రగౌడ్ పాదయాత్ర

గుంతకల్లు (చైతన్యరథం), నవంబర్ 23: హంద్రీనీవా కాలువకు మార్చి వరకు నీళ్లు వదలాలని కోరుతూ గుంతకల్లు టీడీపీ ఇన్ ఛార్జి జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. బుధవారం గుంతకల్లు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్ డబ్ల్యుఎస్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువకు డిసెంబర్ మాసంలోనే నీళ్లు ఆపేస్తామని ప్రభుత్వం చెబుతోందని, ఇదేవిధంగా చేస్తే హంద్రీనీవా కాలువను నమ్ముకున్న ప్రతి ఒక్క రైతు నష్టపోతాడని తెలిపారు. ఇదే జరిగితే అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్ కుమార్ గౌడ్, గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలంరెడ్డి పర్యటన



కోవూరు (చైతన్యరథం), నవంబర్ 23: నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు మండలం వెంకన్నపురం, ఆలూరుపాడు, మానేగుంటపాడు గ్రామాల్లో కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి బుధవారం పర్యటించారు. కొడవలూరు మండలం పలు గ్రామాల్లో పార్టీ నాయకులను ఆయన కలుసుకున్నారు. కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని కోరారు.

## వైసీపీ వచ్చాకే ముస్లిం మైనారిటీలకు తీవ్ర అన్యాయం



- పుల్లారావు కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం
- టీడీపీ మైనారిటీ నేతల హెచ్చరిక

చిలకలూరిపేట (చైతన్యరథం), నవంబర్ 23: వైసీపీ పాలనలో ముస్లింసోదరులకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీమంత్రి టీడీపీ మైనారిటీ విభాగం నేతలు ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ మోసపూరిత విధానాలపై ముస్లింలంతా చైతన్యవంతులు కావాలని కోరారు. చిలకలూరిపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నబీర్‌లాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర తెలుగు మహిళా ప్రధానకార్యదర్శి షకీలా సుల్తానా, చిలకలూరిపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ బాషా, చిలకలూరిపేట పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అల్లాభక్షు(స్వాతి టీస్టాల్), తెలుగుదేశంపార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా(ముల్లా), షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ ఖబరస్తాన్‌కి రెండెకరాల స్థలం కొనివ్వడానికి మూడున్నర సంవత్సరాలు పట్టిందన్నారు. మిగిలిన మూడెకరాలు ఎప్పుడు కొనిస్తారో భగవంతుడికే ఎరుక అని అన్నారు. మంత్రి రజని కొనిచ్చిన స్థలం అంజుమన్ కమిటీకి రిజిస్టర్ చేశారా, లేక వ్యక్తిగత పేర్లపై రిజిస్టర్ చేశారా వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. పుల్లారావు మంత్రిగా ఉన్న సమయంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఉన్న ఖబర్‌స్తాన్‌లు అన్నిటికీ లక్షల రూపాయలు ఖర్చుతో రిపేర్లు చేయించారు. గుర్రాల చావిడిలో ఉన్న ఖబరస్తాన్‌కి 68 లక్షల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి చేశారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఖబర్ స్తాన్ లకు కూడా నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని తెలిపారు. షాదీఖానాలో ఏసీ ఏర్పాటు చేయడానికి నాటి మంత్రిగా ప్రత్తిపాటి పుల్లారావు 25లక్షల రూపాయలు తన సొంత నిధులను ఇచ్చారని తెలిపారు. ముస్లిం సంక్షేమం కోసం ఎంతో కృషిచేసిన ప్రత్తిపాటి కుటుంబంపై అవాకులు,చవాకులు పేలితే ఊరుకునేదిలేదని మైనారిటీనేతలుతీవ్రంగా హెచ్చరించారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంపై శిక్షణ



రాజంపేట (చైతన్యరథం), నవంబర్ 23: రాజంపేట పార్లమెంట్ పరిధిలోని రైల్వే కోడూరు, రాయచోటి, రాజంపేట నియోజకవర్గాలకు చెందిన టౌన్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలకు రాబిన్ శర్మ టీం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రాంపై శిక్షణ ఇచ్చారు. రాజంపేట టౌన్ బస్ స్టేషన్ సమీపంలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, రైల్వేకోడూరు కోఆర్డినేటర్ కస్తూరి విశ్వనాథ్ నాయుడు, రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బోరస్వామి నాయుడు పాల్గొన్నారు.

## టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇంచార్జిల శిక్షణా తరగతుల వల్ల పార్టీ బలోపేతం

మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



ప్రకాశం జిల్లా (చైతన్యరథం), నవంబర్ 23: టీడీపీ క్లస్టర్,యూనిట్ ఇంచార్జిల శిక్షణా తరగతుల వల్ల పార్టీ బలోపేతం అవుతుందని యర్రగొండపాలెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం పెద్ద అరవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలోని టీటీడీ కళాశాలలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారా యణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబులు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమన్నారు. పార్టీకి పూర్వవైభవం రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ పట్ల ప్రజలు విసిగి వేసారారని తెలిపారు. అందుకే మళ్లీ టీడీపీకే పట్టం కట్టడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లకు మెళుకువలను తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబుతోపాటు యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకులు శ్రీ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ట్రైనర్ రవీంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జగన్ రెడ్డి ఏలుబడిలో రాష్ట్ర పరిస్థితి అస్తవ్యస్తం

- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి
- మాజీమంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం), నవంబర్ 23: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని మాజీమంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ...నిత్యావసర వస్తువుల, కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను పెంచిరాష్ట్రంలో సామాన్యులు బతకలేని పరిస్థితులు కల్పించారని చెప్పారు. అభివృద్ధి చెత్త మీద కూడా పన్నువేసి మీర దారుణ దాడుతు ప్రజాధనాన్ని దోచుకు తింటున్నారు. తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు కార్యక్రమం సంవత్సరం కాలం నిర్వహిస్తే ప్రజల స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వైసిపి పార్టీ గడప గడపకి నిర్వహిస్తే ప్రజలు తరిమి తరిమి కొడుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ నాయకులకు కనీసం డిపాజిట్లు కూడా రావని తెలిసి జగన్ రెడ్డి కి చెమటలు పడుతున్నాయని తెలిపారు. బందరులో 330 కోట్ల రూపాయలు ఫిషింగ్ హార్బర్ కేటాయించామని చెబుతున్న వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంత నిధులు కేటాయిస్తున్నదానికి సమాధానం లేదన్నారు. వైసిపి నేతలు ఇసుక, మైనింగ్, ఇళ్ళ స్థలాలు, మట్టి పూడికలో ఎంత ఎంత దోచుకున్నా రన్న విషయాన్ని స్థానిక నేతలే చెబుతున్నారన్నారు. మంత్రి జోగి రమేష్ ఒక చేత గాని దద్దమ్మ, హౌసింగ్ మినిస్టర్ గా ఉన్న మీరు కనీసం మీ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్ళు కట్టారో చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబంపై తప్పుడు మాటలు మాట్లాడం మాత్రమే ఆయనకు తెలుసు న్నారు. బ్రాస్ పాలిష్ పెట్టి ధాన్యం రైతుల్ని, కరెంట్, డీజిల్,ఫీజ్ ధరలను పెంచి అన్నా రైతుల్ని ప్రభుత్వం నష్టేట ముంచిందని తెలిపారు. ప్రభుత్వ దుర్మార్గాలపై తెలుగుదేశం పార్టీ డిసెంబర్ 1వ తారీకు నుంచి "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం ద్వారా ప్రజలలోకి వెళ్ళబోతున్నామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## పార్వతీపురంలో పార్టీ కేడర్‌కు శిక్షణ



పార్వతీపురం (చైతన్యరథం), నవంబర్ 23: మన్యం జిల్లా పార్వతీపురంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాలమేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై శిక్షణా తర గతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ, సాలూరు, పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల ఇన్‌చార్జిలు నిమ్మక జయ క్రిష్ణ, గుమ్మిడి సంధ్యారాణి, ద్వారపురెడ్డి జగదీష్, తోయక జగదీశ్వరిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 4 నియోజకవర్గాల క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.?

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటే దాడులు దుర్మార్గం

**నెల్లూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కృష్ణచైతన్య**

కోవూరు (చైతన్యరథం), నవంబర్ 23: మురివర్తి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న ఇమామ్ బాషాని అరెస్ట్ చేయడం దుర్మార్గమని జిల్లా పార్టీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం అధికార ప్రతినిధి మాతురు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇసుక మాఫియా నుంచి గ్రామాన్ని కాపాడుకోవాలని ప్రయత్నం చేయడమే ఇమామ్ భాషా చేస్తున్న తప్పా అని ప్రశ్నించారు. వైసిపినేత లు పెన్నానది ఇసుక దోచు కోవడమే కాకుండా దర్జాగా ఉన్న రాటిచెట్ల దిబ్బ ను తవ్వేయడం, డి.ఫారం. పట్టాలు పొంది ఉన్న రైతులను బెదిరించి ఆ భూముల్లో ఇసుక ఎత్తడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. స్థానిక శాసన సభ్యుని అండ లేకుండా ఇటువంటి అక్రమాలు చేయడం సాధ్యం కాదన్నారు. ఇమాం బాషాను బేషరతుగా విడుదల చేయాలని, వెంటనే అక్రమ మైనింగ్ ఆపాలని,పేద రైతుల భూముల్లో ఇసుక తవ్వ కాలు నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మైనారిటీ అధ్యక్షుడు షౌకత్ షరీఫ్, కామేశ్వరమ్మ, పెంచలయ్య సలాం తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి నోరు అదుపులోకి పెట్టుకోవాలి

**మదనపల్లి టీడీపీ ఇన్‌ఛార్జ్ దొమ్మలపాటి హెచ్చరిక**



మదనపల్లి (చైతన్యరథం), నవంబర్ 23: చంద్రబాబునాయుడు, లోకేష్‌లను విమర్శించే స్థాయి తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి కి లేదని, ఆయన నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని మదనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ హెచ్చరించారు. మదనపల్లిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎంపీ మిథున్‌రెడ్డి పర్యటనలో భాగంగా మదనపల్లి, తంబళ్లపల్లె ఎమ్మెల్యేలు పనిగట్టుకుని తమపార్టీ అధినేతలపై అనవసరపు ఆరోపణలు చేశారని తెలిపారు.

ద్వారకానాథ్‌రెడ్డి సవాల్‌పై దొమ్మలపాటి స్పందిస్తూ ఆయనపై పోటీ చేయడానికి చంద్రబాబునాయుడు అవసరం లేదని, నియోజకవర్గంలో ఒక టీడీపీ కార్యకర్తచాలని అన్నారు. గతంలో ఎమ్మెల్యే శంకర్ యాదవ్ రూ.300 కోట్లు తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధికి చేశారని గుర్తుచేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనలకు జనం ప్రభంజనంలా వస్తున్నారని, ఆ జనసంద్రంలో వైకాపా కొట్టుకుపోవడం ఖాయమని దొమ్మలపాటి పేర్కొన్నారు.



కొవ్వూరు నియోజకవర్గంలో

# బాదుడే బాదుడు

కొవ్వూరు (చైతన్యరథం), నవంబర్ 23: కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకమిటీ సభ్యులు కొన్నలగడ్డ సుబ్బారాయుడు చౌదరి, కంచుమర్తి రామకృష్ణ అధ్యక్షతలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రజలపై వివిధంగా భారాలు మోపుతున్నది ఈ సందర్భంగా వివరించారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆ తర్వాత మాటతప్పి, మడమ తిప్పడాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు.

## నంద్యాలలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిల ట్రైనింగ్



నంద్యాల (చైతన్య రథం), నవంబర్ 23 : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇదెం ఖర్మ మన రాష్ట్రానికి. అనే కార్యక్రమం లో భాగంగా బుధవారం నంద్యాల పట్టణం లోని అర్కే ఫంక్షన్ హాల్లో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి ల ట్రైనింగ్ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి , పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ ఇంచార్జి గౌరు చరితా రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ N MD ఫరూక్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి,డోన్ నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి మన్నె సుబ్బా రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, N MD ఫిరోజ్,టీడీపీ క్లస్టర్ ఇంచార్జిల ట్రైనర్లు చిత్తె వాళరెడ్డి, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గాల క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి

### - మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం), నవంబర్ 23 : పార్టీ పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంట్ పరిధిలోని మైలవరం, నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట నియోజకవర్గాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జిల తో రాబిన్‌శర్మ బృందం పాటిల్ టీడీపీ శ్రేణులకు బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకి పూర్వవైభవం వస్తుందనడానికి జిల్లాల చంద్రబాబునాయుడు కర్నూలు పర్యటనకు వచ్చిన జనమే నిదర్శనమన్నారు. వైసీపీ నేతలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. టీడీపీ నాయకులందరూ ఐక్యతతో మెలగాలని సూచించారు. ఈ గొల్లపూడిలోని శిక్షణాతరగతుల కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా పార్టీఅధ్యక్షులు,మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మైలవరం ఇంచార్జి,నందిగామ ఇంచార్జి తంగిరాల సౌమ్య,జగ్గయ్యపేట ఇంచార్జి శ్రీరామ్ తాతయ్య, తిరువూరు ఇంచార్జి ఎస్.దేవదత్, జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి చాపం మునయ్య, ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సమన్వయంతో పార్టీ పటిష్టకు కృషిచేయండి

### మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు



మండపేట(చైతన్యరథం), నవంబర్ 23: మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండపేట, రామచంద్రపురం, కొత్తపేట, రాజోలు నియోజకవర్గాల క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతవహించగా, ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి, రాజోలు ఇంచార్జ్ శ్రీ గొల్లపల్లి సూర్యారావు, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్‌రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌లు మరియు, గ్రామ కమిటీలను సమన్వయ పరుచుకుంటూ బూత్ స్థాయి నుండి పార్టీని ప్రతిష్ట పర్చాలనికోరారు. తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేయాలని కోరారు. మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పార్టీ కేడర్ గ్రామాల్లోని ప్రతి ఇంటికివెళ్లి పెరిగిన నిత్యావసర ధరలు, గ్యాస్, కరెంటు ఛార్జీలు, అధ్వాన్నంగా తయారైన రోడ్లు, పెన్షన్, రైతులకు జరుగుతున్న అన్యాయాలపై వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపేట, రామచంద్రపురం, కొత్తపేట, రాజోలు నియోజకవర్గాల ఇంచార్జ్‌లు. ఆయా నియోజక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధి రంగాలు మెరుగుపడాలంటే మద్దతు పలకండి

### - భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



ఉరవకొండ (చైతన్యరథం), నవంబర్ 23: అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ మండలంలో తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి టీడీపీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, ఉరవకొండ మండలంలో అత్యధిక పలకరింపు సమావేశం ఏర్పాటుచేయడం హర్షదాయకమన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని అధఃపాతాళానికి తీసుకెళ్లిందన్నారు, నిరుద్యోగులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని తెలిపారు. తెలుగుదేశంపార్టీ తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా తనకు మద్దతు ఇవ్వాలని మండల నాయకులను విజ్ఞప్తి చేశారు. బిటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి శ్రీరాంశ్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పెద్దఎత్తున ఓటర్లు ఎన్‌రోల్మెంట్లు చేసి టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

- కోవెలమూడి రవీంద్ర (నాని)



గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 23: ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర(నాని) పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 26 డివిజన్ టీడీపీ అధ్యక్షులు గాలం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల నమోదు శిబిరాన్ని ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) బుధవారం సందర్శించి, ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవీంద్ర (నాని) మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతియొక్క యువతి, యువకులు తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలని, ప్రజలందరూ ఓటర్ లిస్ట్‌లో తమ పేర్లు సరిచూసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకొనే అధికారం ప్రజలు ఓటు వేయటం ద్వారా ఎన్నుకోవచ్చని, తమ ఓటును సద్వినియోగం చేసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును, తమ భవిష్యత్తును ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకదాస్, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జిలు కసుకుర్తి హనుమంతరావు, వట్టి వేసి రాజేష్, చింతకాయల లాజరావు, మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి, డివిజన్ అధ్యక్షులు వెల్లగొర్ల అప్పారావు, దాసరి లక్ష్మణ, ముస్తాన్ వలి, మేలం సైదయ్య, రామ్ నవమి, చెంచేటి బాబు, బాజీ సైదా, హనుమంతరావు, ఒద్దు శ్రీను, పేముల శ్రీను, జీవన్, కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గురజాలలో... ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



- గురజాల నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఫిరోజ్

పిడుగురాళ్ల (చైతన్యరథం), నవంబర్ 23 : "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గురజాల నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఫిరోజ్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ బాలాజీ రెసిడెన్సీలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం విధివిధానాలపై గురజాల, పెదకూరపాడు, మాచర్ల నియోజకవర్గాల పరిధిలోని క్లస్టర్ ఇన్చార్జిలకు, యూనిట్ ఇన్చార్జిలకు, మండలపార్టీ అధ్యక్షులకు శిక్షణ, వర్క్ షాప్ కార్యక్రమాన్ని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రతినిధులు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం గురించి, విధి విధానాల గురించి, కార్యక్రమాన్ని ఎలా చెయ్యాలో అందరికీ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారు, ఈ అరాచక వైకాపా పాలనను అంతమొందించి రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలు పడుతున్న బాధల్ని ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై పోరాటానికి "బాదుడే బాదుడు" అనే కార్యక్రమాన్ని తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రాగలిగారు. ఇప్పుడు మరలా ప్రజలందరూ అనుకుంటున్నట్లుగా "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని రూపొందించి, పార్టీ నాయకుల ద్వారా మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్చార్జులు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా బూత్ ఇన్చార్జిల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారు పడుతున్న ఇబ్బందుల్ని, కష్టాల్ని తెలియజేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రతినిధులు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు షేక్ ఫిరోజ్, గురజాల నియోజకవర్గం నుండి మాజీ సర్పంచ్ గడిసాల మల్లికార్జునరావు, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పెదకూరపాడు నియోజకవర్గం నుండి ఎల్చూరి నాగేశ్వరరావు, ముస్తాన్ షరీఫ్, మాచర్ల నియోజకవర్గం నుండి సయ్యద్ అన్వర్, జానకి రామయ్య, గురజాల, మాచర్ల, పెదకూరపాడు మూడు నియోజకవర్గాల నుండి క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ, పల్నాడు జిల్లా, మరియు రాష్ట్ర స్థాయిలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా ఆపాలని జేసీకి వినతి: పోలంరెడ్డి

విడవలూరు (చైతన్యరథం), నవంబర్ 23 : కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ముదివర్తి ఇసుక రీచ్ విషయంలో జాయింట్ కలెక్టర్ కూర్మానంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే జాయింట్ కలెక్టర్ స్పందించి ఎం.ఆర్.ఓ కు ఆదేశాలు జారీ చేశారు. విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక మైనింగ్ ఆపాలని కోరారు. ముదివర్తి గ్రామ తెలుగుదేశం నాయకులు ఇమామ్ భాషా ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పోలీసులు, అధికారులు అనుసరించిన విధానం గురించి, జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా గురించి జాయింట్ కలెక్టర్ కూర్మానంద్ కు వివరించారు. ముదివర్తి గ్రామానికి పెన్నానది మధ్యలో రక్షణగా ఉన్న రాతికట్ట దిబ్బను అక్రమంగా ఇసుక కోసం తవ్వేస్తే ముదివర్తి గ్రామం పూర్తిగా మునిగిపోయే అవకాశం ఉందన్నారు, పేద ప్రజల డి.ఫారం పట్టాలు ఉన్న భూములను సైతం తవ్వేస్తు వారిని నాశనం చేస్తున్నారని ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని కలెక్టర్‌కు తెలియచేశారు. వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ విడవలూరు మండల తహశీల్దార్‌తో టెలిఫోన్ ద్వారా సంప్రదించి విషయం తెలుసుకుని వెంటనే వాహనాలను సీజ్ చేయమని అక్కడ అధికారులను పర్యవేక్షణకు పెట్టమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి పేముల కృష్ణ చైతన్య, పార్లమెంట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ భాషా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్మిత్‌రెడ్డిపై వైకాపా వర్గీయులు

# రాళ్లదాడి చేయడం అమానుషం

- టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ అశ్మిత్ రెడ్డిపై వైకాపావర్గీయులు రాళ్లదాడి చేయడం అమానుషమని టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. తమవార్డు అయిన 24వార్డులో పర్యటించరాదంటూ వైకాపా కౌన్సిలర్ అనుచరులు హెచ్చరికలుచేయడం దుర్మార్గమన్నారు.ప్రజా సమస్యలపై ఎవరుఎక్కడైనా పర్యటించవచ్చు అన్నారు. టీడీ పరిశ్రమభవనంపై నుండి జగన్‌కలు రాళ్లు విసిరడంహేయమైన చర్యఅన్నారు. పథకం ప్రకారమే ఈదాడి జరిగిందన్నారు. దాడి జరిగిన ప్రాంతంలోనే కరెంట్‌కట్ చేశారని అనుమానం వ్యక్తం చేశారు. పిరికిపంద చర్యగా అభివర్ణించారు. రాడ్ ద్వారా వచ్చింది... పీడిక్ రాడ్ తయారయ్యారని జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ముస్లిం కుటుంబ ఆత్మహత్య కేసులో నిజాలను నిగ్గుతేల్చాలి



రాయదుర్గం (చైతన్యరథం), నవంబర్ 23: బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి వేధింపుల వల్ల ఆత్మహత్యకు యత్నించిన ముస్లిం మైనార్టీ కుటుంబంలో మరొకరు బుధవారం చనిపోవడం అత్యంత విచారకరమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన చెందారు. బుధవారం ఆయన రాయదుర్గంలో పత్రికా ప్రకటనను విడుదల చేశారు. పోలీసు వేధింపులతో ముస్లిం కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్యకు ప్రయత్నించగా ఇప్పటికే ఇద్దరు మరణించారన్నారు. మూడో వ్యక్తి కుటుంబ పెద్ద సలీం బళ్ళారి ఆస్పత్రిలో కన్నుమూయడం బాధాకరమన్నారు. ముగ్గురి మరణానికి అసలైన కారకుడెవరన్నది తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి మా కుటుంబాన్ని ఎన్ కౌంటర్ చేస్తానని బెదిరించినందుకే తమ అమ్మ, నాన్న, తమ్ముడు ఆత్మహత్య చేసుకున్నట్లు బాధిత కుటుంబ సభ్యుడు మహబూబ్ బాషా స్పష్టంగా చెబుతున్నారు. అదే రోజు నాలుగైదు గంటల గడువు తిరిగి అతనితో తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించడం న్యాయమా? అని కాలవ ప్రశ్నించారు. నిరుపేద మైనార్టీ కుటుంబ మరణాలకు ప్రధాన కారకుడు హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి అని తెలిసి కూడా అతన్ని పోలీసులు రక్షించడం విడ్డూరమన్నారు. అసలు నిందితుడిపై కేసు నమోదు చేసి పోలీసులు తమ చిత్తశుద్ధిని చాటుకుంటే ప్రజలు హర్షిస్తారన్నారు. నిరుపేద మైనార్టీ కుటుంబ ఆత్మహత్యను కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య గొడవలతో సరిపెట్టకుండా విస్తృత స్థాయిలో భిన్న కోణాల్లో దర్యాప్తు చేయాలన్నారు. ఈకేసు దర్యాప్తు బాధ్యతను నిష్పాక్షికంగా పనిచేసే ఉన్నతాధికారికి అప్పగిస్తే తనవద్దనున్న ఆధారాలను కూడా ఇస్తానన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బాధిత కుటుంబానికి రూ.25లక్షల సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో
# 122వ రోజు అన్న క్యాంటీన్

జగ్గయ్యపేట (చైతన్యరథం), నవంబర్ 23: జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో 122 రోజులు గా అన్నా క్యాంటీన్ నిర్విరామంగా సాగుతోంది. ఈ సందర్భంగా బుధవారం పేదలకు భోజనం. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌కి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం గార్ల ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 122 వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విశేషంగా పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొప్ప ఎంతోమంది నిరు పేదలకు, ఈ రోజు అన్న క్యాంటీన్లో 1050 మంది కడుపునిండా భోజనం చేశారు. బుధవారం నూకల సీతారామయ్య పేరున వారి కుమారుడైన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా వితరణతో జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం రామమూర్తి, శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చినబాబు, నూకల కుమార్ రాజా, నూకల మురళీ, కొత్తమాసు మల్లికార్జునరావు, శ్రీరాం జయరామ్, నూకల బాలకృష్ణ, మార్షల్ స్టాలిన్, పిల్లమంచిలి రాఘవ, దేవాల మోహనరావు, కట్టా నరసింహారావు, రావూరి శ్రీను గారు, మైనేని రాధ క్రిష్ణ, బొమ్మిరెడ్డియున రామలక్ష్మి, కే వి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల గ్రామ తెలుగుదేశం పార్టీనాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి
# పార్టీ జెండాను రెపరెపలాడించాలి

### డా. చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట (చైతన్యరథం), నవంబర్ 23: ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ జెండాను రెపరెపలాడించాలని నరసరావు పేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ దా??చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక బరంపేట సీతారామాంజనేయస్వామి కళ్యాణ మండపం నందు బుధవారం క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ దా??చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దా??చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన చూస్తూనే ఉన్నాము, ఏది కొనలేని, తినలేని పరిస్థితిలో ఉన్నామని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చి గద్దెనెక్కిన నాటి నుంచి రాష్ట్ర ప్రజానీకాన్ని వైఎస్ జగన్ రెడ్డి, నియోజకవర్గ ప్రజానీకాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి టాక్స్ ల రూపంలో ఉన్మాదంతో బాదుతూనే ఉన్నారని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఏ సామాజికవర్గానికి రక్షణ లేదు దీని పై ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజల్లోకి విస్తృతంగా విషయాలను తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్క నాయకుడి పై ఉందన్నారు. 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'.. కార్యక్రమాన్ని అందరికీ తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పై మోపుతున్న పన్నుల భారాన్ని ప్రతి ఒక్క ఓటరు కు తెలియజేయాలని క్లస్టర్లకు సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేసి నమోదు కార్యక్రమమును విజయవంతం చేయాలి అన్నారు. పార్టీకి ప్రతి ఒక్కరు సమానమే సీనియర్, జూనియర్ అనే భేదాభిప్రాయాలు ఉండవు, ప్రతి ఒక్కరు పార్టీ కోసం అంకితభావంతో పని చేయాలని కోరారు. కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తు పెట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, మాజీ కౌన్సిలర్లు కొప్పూరి బాబు, కొట్టపాటి చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండూరు శేఖర్, క్లస్టర్ నాయకులు కొల్లి నరసింహా రావు, పోతర్రాజు శ్రీనివాస్ రావు, వనమా శివ, కృష్ణ, వనమా పవన్, నరసింహా రావు, పొలయ్య, గురజాల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు, జగన్ సన్నిహితులే మద్యం అక్రమ రవాణాదారులు

## మద్యం అక్రమ రవాణాలో వైకాపా కార్పొరేటర్ అరెస్టు

గంగవరం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో పోలీసులు పెద్ద ఎత్తున కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు నగరంలోని 34వ వార్డు [illegible] వైకాపా కార్పొరేటర్ [illegible] సహా ఏడుగురిని అరెస్టు చేశారు. గంగవరం సర్కిల్ కార్యాలయంలో పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి మంగళవారం [illegible] అరెస్టు చేసి, వివరాలు వెల్లడించారు. మంగళవారం కర్ణాటక నుంచి వస్తున్న [illegible] వాహనం, కారు, ద్విచక్ర వాహనాన్ని గండ్రాజుపల్లె చెక్ పోస్టు వద్ద పోలీసులు, ఎస్‌ఈబీ సిబ్బంది తనిఖీ చేశారు. వాటిలో 10వేల మద్యం టెట్రా ప్యాకెట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుంది. వాహనాలో ఉన్న



[illegible]





## అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడ్డ చిత్తూరు 34వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్